గురువారం 22 మే 2025 https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




విశాఖకు సెమీ రింగ్ రోడ్డు

6

## ప్రపంచానికి వరం

# మన యోగా



- ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని మోదీదే
- ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి
- విశాఖ వేదికగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ఆర్కే బీచ్‌నుంచి భోగాపురం వరకూ 5 లక్షల మందితో కార్యక్రమం
- రికార్డు సృష్టించేలా నేటినుంచి నెలపాటు యోగాంధ్ర -2025 నిర్వహణ
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లమంది యోగాలో పాల్గొనేలా సంకల్పించామన్న సీఎం

2



## చల్లంగ చూడమ్మా

# గంగమ్మ తల్లి

ప్రసన్న తిరుపతి గంగమ్మకు సీఎం దంపతుల పట్టువస్త్రాలు సమర్పణ

2

## సహజ ఉద్యానవన సృష్టిగా 'కెంపెగౌడ' టెర్మినల్-2

- ప్రశంసించిన సీఎం చంద్రబాబు
- ప్రాజెక్టు ప్లాన్‌పై కొద్దిసేపు అధ్యయనం

3



# క్యాడర్‌కు పెద్ద కొడుకునవుతా

- పార్టీ కోసం కష్టించే ప్రతి కార్యకర్త బాధ్యతా నాదే
- వైసీపీ దమనకాండకు బలైన బాలకోటిరెడ్డికి నివాళి
- కుటుంబీకులను పిలిపించి మాట్లాడిన మంత్రి లోకేష్
- జీవితాంతం కుటుంబానికి అండగా ఉంటానని భరోసా
- ఇకపై కార్యకర్తలను నేరుగా కలిసేందుకు నిర్ణయం

3





## ఏపీకి నాలుగు

# కుంకీ ఏనుగులు

- అప్పగించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య
- స్వీకరించిన పవన్‌కళ్యాణ్, అటవీ అధికారులు
- సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు వెల్లడి

- వివరాలు 5 లో..

## వ్యవసాయంలో

# 15 శాతం వృద్ధి రేటు

- ఈ  ఖరీఫ్ నుంచి ప్రత్యేక ప్రణాళికలు
- నానో యూరియా, డీఏపీకి ప్రోత్సాహం
- ఉద్యాన పంటల సాగుకు సిద్ధం చేయాలి
- కౌలు రైతు కార్డులకు రుణాలిచ్చేలా చర్యలు
- కల్తీ విత్తనాల నియంత్రణకు విస్తృత తనిఖీలు
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

4



## గ్రామ వార్డు సచివాలయాల

# సిబ్బందిని తొలగించబోం

- సచివాలయాల సంఖ్యను కుదించే ఆలోచన ప్రభుత్వానికి లేదు
- సచివాలయాల ద్వారా రియల్ టైంలో ప్రజలకు మరిన్ని సేవలు
- ఎబిసి కేటగిరీలుగా సర్దుబాటు చేశాకే  బదిలీలు చేపడతాం
- పనితీరు నిరంతర పర్యవేక్షణకు మూడంచెల విధానం
- మంత్రి బాల వీరాంజనేయ స్వామి

5



## యోగాంధ్రకు శ్రీకారం


- నెలరోజుల పాటు ప్రజలకు అవగాహన
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- రాజమండ్రిలో కార్యక్రమం ప్రారంభం

- వివరాలు 5 లో..

# ప్రపంచానికి వరం మన యోగా

- ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని మోదీదే
- ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి
- విశాఖ వేదికగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ఆర్కే బీచ్‌నుంచి భోగాపురం వరకూ 5 లక్షల మందితో కార్యక్రమం
- రికార్డు సృష్టించేలా నేటినుంచి నెలపాటు యోగాంధ్ర -2025 నిర్వహణ
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లమంది యోగాలో పాల్గొనేలా సంకల్పించామన్న సీఎం

అమరావతి (చైతన్య రథం): ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్పవరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారన్నారు. నేటినుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జూన్ 21న ఆర్కే బీచ్‌నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్‌సైట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.



### యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే

యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్‌లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, మతానికో సంబంధించినది కాదు. ప్రపంచంలో అన్ని దేశాల్లో, మన దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరుపుకునే కార్యక్రమం. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్‌గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం. ప్రధాని మోదీ దీక్షతో, పట్టుదలతో ఈ కార్యక్రమం చేస్తున్నారు కాబట్టి మనవంతుగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉంది' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

### ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం

రికార్డు సృష్టించేలా నేటినుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమో చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్‌నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అని చంద్రబాబు పేర్కొన్నారు.

### యోగాపై ప్రజల్లో చైతన్యం తెస్తాం

జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మన రాష్ట్రంలో రూ.5 కోట్లకంటే ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాలు 21 ఉన్నాయి. అమరావతి బౌద్ధ స్థూపం, లేపాక్షి శిల్పారామం, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ, అఖండ గోదావరి ఇలా 100 పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో యోగా ప్రాముఖ్యతను వివరించే ఏర్పాట్లు చేశాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్‌తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. పాఠశాలలో రెండువేల మందిని తయారు చేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్‌లో పెడతాం. స్కూళ్లు మొదలవగానే గంటసేపు విద్యార్థులకు యోగా శిక్షణ ఇప్పిస్తాం. యోగా గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన వాలంటీర్లకు జూన్ 21న ప్రధాని సభలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

### ఆరోగ్యమే మహాభాగ్యం

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒకగంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషపోలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్‌తో ఐఏఎస్, ఐపీఎస్, మంత్రులకు క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# చల్లంగ చూడమ్మా గంగమ్మ తల్లి

*ప్రసన్న తిరుపతి గంగమ్మకు సీఎం దంపతుల పట్టువస్త్రాలు సమర్పణ*



కుప్పం (చైతన్య రథం): చిత్తూరు జిల్లా కుప్పంలో బుధవారం పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో కుటుంబసమేతంగా పాల్గొన్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలయం పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జాతరకు వచ్చిన ముఖ్యమంత్రి దంపతులు టీటీడీ తరపున గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే గంగమ్మ విశ్వరూప దర్శనాన్ని చేసుకుని, రాష్ట్రాన్ని గంగమ్మ చల్లంగా చూడాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా కుప్పం ప్రాంతంలో ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధిపనులు అన్నీ సకాలంలో పూర్తి అయ్యేలా, ప్రజలకు అభివృద్ధి ఫలాలు లభించేలా కరుణించాలని ప్రార్థించినట్లు సీఎం తెలిపారు. సీఎం చంద్రబాబుతో పాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, పలువురు నాయకులు జాతరలో పాల్గొన్నారు. గంగమ్మ దర్శనానికి ముందుగా కుప్పం పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుకు జిల్లా అధికారులు, స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గంగమ్మ దర్శనం అనంతరం బెంగుళూరు మీదుగా సీఎం చంద్రబాబు అమరావతికితిరుగు ప్రయాణమయ్యారు.

### నా భాగ్యంగా భావిస్తున్నా

'కుప్పంలో శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారికి సతీసమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం నా భాగ్యంగా భావిస్తున్నాను. గంగమ్మ జాతర మహోత్సవంలో చివరి ఘట్టమైన విశ్వరూప దర్శనం



చేసుకుని, రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నాను. కుప్పం ప్రాంతంలో భక్తులు అమితంగా పూజించే తల్లి దయతో ఇక్కడ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తై.. త్వరగా పూర్ణఫలాలు ప్రజలకు దక్కాలని ప్రార్థించాను. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మేం చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం అయ్యేలా చూడమని ప్రార్థించాను' అంటూ ఎక్స్ వేదికపై సీఎం చంద్రబాబు పోస్టు చేశారు.

చైతన్యరథం





## సహజ ఉద్యానవన సృష్టిగా

# 'కెంపెగౌడ' టెర్మినల్-2

- ప్రశంసించిన సీఎం చంద్రబాబు
- ప్రాజెక్టు ప్లాన్‌పై కొద్దిసేపు అధ్యయనం

అమరావతి (చైతన్య రథం): బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్తగా అభివృద్ధి చేసిన టెర్మినల్ 2ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఈమేరకు 'ఎక్స్' వేదిపై పోస్టు పెడుతూ.. 'కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో టెర్మినల్ 2ను సందర్శించిన సందర్భంలో.. విమానాశ్రయ సీఈవో హరిమారర్‌తో కొద్దిసేపు ముచ్చటించాను. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు అందుబాటులోవున్న సౌకర్యాలను అర్ధం చేసుకుని.. అవగాహన పెంచుకోవడానికి అధికారులు, ప్రయాణీకులతోనూ సంభాషించడం ఆనందంగా అనిపించింది. సహజ వాతావరణం మధ్య టెర్నినల్ 2ను అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. నిజంగా ఆకట్టుకుంటుంది.

విమానాశ్రయంలో సహజ ఉద్యానవనాన్ని ఏకీకృతం చేయడం ఆకర్షణీయంగా అనిపించింది. విమానాశ్రయాన్ని మల్టీమోడల్ ట్రాన్సిట్ హబ్‌గా, సౌకర్యాలు మరియు పర్యావరణ అనుకూల వాతావరణంతో రూపొందించడం ప్రశంసనీయం. విమానాశ్రయంలోని కార్యాచరణ అంశాలు, ఇతర సౌకర్యాలను అర్థం చేసుకోవడానికి నేను జరిపిన చర్చలు భవిష్యత్‌లో ఉపయోగపడేవే. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచస్థాయి విమానాశ్రయాలు అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో.. నేటి సందర్శనలో తెలుసుకున్న కీలకమైన విషయాలు ఉపయుక్తమేనన్న సానుభూల భావన నాకు కలుగుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# క్యాడర్‌కు పెద్ద కొడుకునవుతా

- పార్టీ కోసం కష్టించే ప్రతి కార్యకర్త బాధ్యతా నాదే
- వైసీపీ దమనకాండకు బలైన బాలకోటిరెడ్డికి నివాళి
- కుటుంబీకులను పిలిపించి మాట్లాడిన మంత్రి లోకేష్
- జీవితాంతం కుటుంబానికి అండగా ఉంటానని భరోసా
- ఇకపై కార్యకర్తలను నేరుగా కలిసేందుకు నిర్ణయం



ఉండవల్లి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తాను తీసుకుంటానని, ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్.. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలతో సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారు.

ఇకపై ఉండవల్లి నివాసంలో కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

### కార్యకర్తే అధినేత హామీని నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారు.

హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో కార్యకర్తే అధినేత అనే లక్ష్యంతో పనిచేస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వైసీపీ విధ్వంస పాలనను ఎదుర్కొని తీవ్రంగా నష్టపోయిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు.

### హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

దివంగత వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను కలుసుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హత్య పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేశారు. హత్య కేసు నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

### జీవితాంతం అండగా ఉంటానని భరోసా

మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంతోపాటు పార్టీపరంగా ఇంటిని తాకట్టునుంచి విడిపిస్తానని హామీ ఇచ్చారు. హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్యలే మనకు స్ఫూర్తి అని.. ఇంటికి పెద్దకొడుకులా బాధ్యత తీసుకుంటానని వారికి ధైర్యం చెప్పారు. తమకు మంత్రి లోకేష్ అండగా నిలబడటంపట్ల బాలకోటిరెడ్డి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

# వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి

- ఖరీఫ్ నుంచి ప్రణాళికలు రూపొందించుకోవాలి
- నానో యూరియా, నానో డీఏపీ ప్రోత్సహించాలి
- ఉద్యాన పంటలను సాగు చేసే దిశగా సిద్ధం చేయాలి
- కౌలు రైతు కార్డులకు రుణాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలి
- కల్తీ విత్తనాలకు ఆస్కారం లేకుండా విస్తృత తనిఖీలు చేయాలి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రుతుపవనాల ప్రవేశం సమీపిస్తున్నందున ఖరీఫ్ సీజన్ సాగు సంబంధించి పూర్తి సంసిద్ధతతో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. వివిధ వ్యవసాయ అనుబంధ రంగాలలో స్థూల విలువ పెంపు దిశగా రూపొందించిన కార్యాచరణను ఈ ఖరీఫ్ నుంచి అమలుచేయాలని ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయం నుంచి వ్యవసాయ శాఖ అధిపతు లతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల స్థాయి వ్యవసాయ అనుబంధ శాఖల అధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, ఏపీ సీడ్స్ చైర్మన్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంప్ర దాయ పంటల నుంచి ఉద్యాన పంటలను సాగు చేసే దిశగా రైతుల ఆలోచనలను మళ్లించాలని..వ్యవసాయ ఉత్పత్తి, దిగుబడులను పెంచటమే కాకుండా వాటిని సరైన ధరకు అమ్ముకునే విధంగా వివిధ కొనుగోలు ఏజెన్సీలతో అనుసందానించుకుంటూ మార్కెట్లో కొనుగోలు చేసే విధంగా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించడం ద్వారా రాష్ట్రంలో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలని పేర్కొన్నారు. కౌలు రైతు కార్డులకు రుణాలు ఇవ్వాలని సహకా ర కమిషనర్ బాబుకు సూచించారు. మార్కెట్‌లలో కల్తీ విత్తనాలకు ఆస్కారం లేకుండా విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వరి సాగులో సన్న రకాల సాగును ప్రోత్సహిం చాలని, అందుకు అనుగుణంగా ఆ ప్రాంతాలకు అనుగుణమైన స్థానిక వరి రకాలను ఎంపిక చేసి సరఫరా చేయాలని ఆదేశించారు.

వ్యవసాయ, సహకార శాఖ ప్రత్యేక కార్యదర్శి బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే సేవా రంగం నుంచి వృద్ధి రేటు మన రాష్ట్రానికి చాలా తక్కువ ఉందని చెబుతూ..మన రాష్ట్రానికి కేవలం వ్యవసాయ రంగంలో స్థూల విలువ, వృద్ధి రేటు సాధించడం ద్వారా మాత్రమే మన రాష్ట్రానికి నిధులు సమకూర్చుకునే అవకాశముందని తెలిపారు. ఈ విషయములో క్షేత్రస్థాయి అధికారులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని కోరారు. వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మాట్లాడుతూ ప్రస్తుతం నల్ల బర్లీ పొగాకు కొనుగోలులో మార్కెట్ ధరలోని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వచ్చే సీజన్ నుంచి పొగాకు బోర్డు నల్ల బర్లీ పొగాకు విస్తీర్ణాన్ని తగ్గిస్తున్న మూలంగా పొగాకు కొనుగోలుదారులు, కంపెనీలు ఇప్పటినుండే రైతుల వద్ద అందు బాటులో ఉన్న నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. నల్ల బర్లీకి ప్రత్యామ్నాయంగా స్థానికంగా లాభసాటిగా ఉండే పంటలను ఎన్నుకుని సాగు చేయాలని కోరారు. భూసార పరీక్ష పత్రాలను ముద్రించి వాటిని రైతులకు అందజేసి అందుకు అనుగుణంగా సిఫారసు చేసిన ఎరువులను వాడే దిశగా క్షేత్ర సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని 50 శాతం రాయితీపై పూర్తి పారదర్శకంగా అందచేస్తున్నామని, 2024-25 సంవత్సరానికి 25 వేల పైనే వ్యవసాయ పనిముట్లను అందించడం జరిగిందని తెలిపారు. 2025-26 మార్గదర్శకాలు కూడా త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. బదిలీల విషయమై ఈ నెలాఖరు కల్లా బదిలీ ప్రక్రియ పూర్తి చేయటం జరుగుతుందని, బదిలీలు పూర్తి పారదర్శకంగా జరుగు తాయని, ఈ విషయంలో దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకాన్ని ప్రోత్సహించాలని, తద్వారా 20000 మెట్రిక్ టన్ను ల గుళికల యూరియాను ఆదా చేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయంతో 15 శాతం వృద్ధి రేటు సాధించే దిశగా లక్ష్యాన్ని చేరుకోవాలని సూచిం చారు. ఈ సమావేశంలో రైతు సాధికార సంస్థ విజయకుమార్, సహకార కమిష నర్ బాబు, ఉద్యాన సంచాలకులు శ్రీనివాసులు, మార్కెటింగ్ కమిషనర్ విజయసునీత, మత్స్య శాఖ సంచాలకులు నాయక్, ఆప్కాబ్ ఎండీ పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి పెద్దఎత్తున నిధులు

- బందరును ప్రముఖ ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర
- పట్టణ ఆరోగ్య కేంద్ర భవనానికి శంకుస్థాపన



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగరంలోని 38వ వార్డులో 80 లక్షలతో నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేంద్రం భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్న ప్రదేశం 500 గజాల ప్రభుత్వ స్థలమని, గతంలో అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి ఉన్నప్పుడు పెద్దఎత్తున అడ్డుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆరోగ్య కేం ద్రం నిర్మాణం చేపట్టామని, ఈ కేంద్రం నిర్మాణం పూర్తయితే ఇక్కడ పరిసర ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ముఖ్యంగా డయాలసిస్ రోగులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. మచిలీపట్నంలోని వైద్యకళా శాల అనుసంధా నంగా ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నా మన్నారు. వైద్యకళాశాలలో ఫిజికల్ ఫిట్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు 12కోట్లతో టెండర్లు పిలిచామని త్వరలో పనులు మొదలవుతాయన్నారు. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యసేవలు అందిస్తుందని..బందరు పట్టణం ప్రముఖ ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3 కోట్లు అందజేసినట్లు చెప్పారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తయ్యాక పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డీఎంహెచ్‌ఓ శర్మిష్ట, మున్సిపల్ డీఈ కుబి యా నాయక్, ఏఈ రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, బుల్లయ్య, పీవీ గజేంద్రరావు, ఆనంద్ తదితర అధి కారులు, అనధికారులు, వైద్య ఆరోగ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్‌ప్లాన్ నిధులు ఎస్సీలకే వినియోగించాలి

*- నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా పనులు వద్దు*

*- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి*



అమరావతి (చైతన్యరథం): సబ్‌ప్లాన్ నిధులు ఎస్సీలకే వినియో గించాలని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. వెలగపూడి సచివాల యంలో ఎస్సీ సబ్‌ప్లాన్ యాక్ష న్ ప్లాన్‌పై బుధవారం అధికారులతో సమీక్షించారు. ఎస్సీల విద్య, వైద్యం ఆరోగ్యం తదితర అంశాలపై చర్చించారు. ఎస్సీ యువతకు స్వయం ఉపాధి, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాలకు తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించారు. ప్రతి ఎస్సీ కుటుంబం ప్రభుత్వం నుంచి లబ్ధిపొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 100 శాతం సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకే వినియోగించేలా చూడాలని ఆదే శించారు. ఎస్సీల ఆర్థిక, సామా జిక రాజకీయ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# మసులా బీచ్ ఫెస్టివల్‌తో బందరుకు పూర్వవైభవం

- నాణ్యతా ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలి
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- మంగినపూడిలో ఏర్పాట్ల పరిశీలన



మచిలీపట్నం (చైతన్యరథం): జూన్ 5 నుంచి 8వ తేదీ వరకు జరగనున్న మసుల బీచ్ ఫెస్ట్‌లో భాగంగా జల క్రీడలను, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలను అధికారులతో సమన్వయం చేసుకుని సమర్థవంతంగా నిర్వహిస్తామని క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం మచిలీపట్నం మంగినపూడి బీచ్‌ను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్వాగత తోరణం ఏర్పాట్లను పరిశీలించారు. రేఖా చిత్రపటం ద్వారా ఏ ఏ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహిస్తున్నారు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సముద్రతీరం వెంబడి పర్యటించి జల క్రీడలు నిర్వహించే ప్రదేశం పరిశీలించారు. క్రీడ లు జరిగే సమయంలో దాదాపు 8,000 మంది దాకా ప్రజలు వీక్షించేందుకు వీలుగా తగిన గ్యాల రీలు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం, ఎలాంటి ప్రమాదాలు జరగలకుండా రక్షణ వలయాలు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఏర్పాట్లు చేయాలని సూ చించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గతంలో మచిలీ పట్నం అన్నింటికి ప్రధాన కేంద్రంగా ఉంటూ దేదీప్యమానంగా వెలుగొంది ందన్నారు. దురదృష్టవశాత్తూ వెనుకబడు తూ వచ్చిందన్నారు. 2014-19లో పూర్వవైభవాన్ని తీసుకురావడానికి అప్పటి మంత్రి కొల్లు రవీంద్ర అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరలా నేడు మంత్రిగా బాధ్యతలు చేపట్టాక పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను జూన్ 5 నుంచి పెద్దఎత్తున ప్రారం భించేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. తద్వారా మచిలీపట్నాన్ని మంచి పర్యాటక సాంస్కృతిక, ఆధ్యాత్మిక, క్రీడా పరంగా అన్నివిధాలా అభివృద్ధి చేయాలని చూస్తున్నారని వివరించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా కనోయింగ్, కయా కింగ్ వంటి జల క్రీడలు, బీచ్ కబడ్డీ, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహించాలని మంత్రి సూచించారని తెలిపారు. ఆయన సూచన మేరకు బీచ్‌ను సందర్శించామని, ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లు పరిశీ లించినట్లు చెప్పారు. దేశంలోనే ఉత్తమ బీచ్ ఉత్సవాలుగా నిర్వహించేందుకు ఒక కార్యా చరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలకు మసులా ఫెస్ట్ 25గా నామ కరణం చేశారని,,త్వరలో డాల్ఫిన్ లోగోను ఆవిష్కరించడం జరుగుతుందని వివరిం చారు. మత్స్యకారులకు గుర్తుగా ఈ చిహ్నాన్ని మలిచినట్లు చెప్పారు. అంతేకాకుండా అమరావతికి ముఖద్వారంగా నిర్మిస్తున్న శాశ్వత తోరణం ఆకృతి చాలా బాగుందన్నారు, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా చారిత్రాత్మక తోరణం రూపుదిద్దుకోవడం సంతోషదాయకమన్నారు. రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా సాంస్కృతిక, పర్యాటక రంగాలలో ఉన్న ప్రము ఖులను ఈ ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. తద్వారా మచిలీ పట్నం ప్రాముఖ్యత దేశవ్యాప్తంగా విస్తరించే పరిస్థితి ఉందన్నారు. మన రాష్ట్రానికి అతి పెద్ద సంపద సముద్రతీరమని ఈ తీర ప్రాంతాన్ని ఎలా ఉపయో గించుకోవాలి, ఎలా ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి, పర్యాటక రంగాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి అన్న ఆలోచనలతో మంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. అందుకు అనుగుణంగా ఉత్తమ క్రీడలు ముఖ్యంగా బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కనోయింగ్, కయాకింగ్ జల క్రీడలు పెడల్ బోట్, డ్రాగన్ బోట్ వంటి జల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పర్యటనలో శాప్ చైర్మన్ వెంట మెప్మా పీడీ సాయిబాబు, డీఎస్‌డీవో ఝాన్సీలక్ష్మి, విజయవాడ క్రీడల అధికారి కోటేశ్వరరావు, తహసీల్దారు హరినాథ్, జలక్రీడల జిల్లా అధ్యక్షుడు దావులూరి సురేంద్రబాబు, ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక పాల్గొన్నారు.

# కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగులు

### అప్పగించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య - స్వీకరించిన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

కర్ణాటక(చైతన్యరథం): ఏపీకి కర్ణాటక ప్రభుత్వం నాలుగు కుంకీ ఏనుగులను అం దజేసింది. మొత్తం ఆరు కుంకీ ఏనుగులు ఇవ్వాల్సి ఉండగా రెండు ఏనుగులను వాటి ఆరోగ్య కారణాలు, శిక్షణ పూర్తికాకపోవడం వంటి కారణాల వల్ల మరో దఫా అందజే యనున్నట్టు కర్ణాటక ప్రభుత్వం తెలియచేసింది. బుధవారం బెంగళూరులోని కర్ణాటక విధాన సౌధ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, అటవీ పర్యావరణ మంత్రి ఈశ్వర్ ఖండ్రే కుంకీ ఏనుగులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సమక్షంలో ఏపీ అటవీ అధికారుల కు అప్పగించారు. కుంకీ ఏనుగుల అప్పగింతకు సంబంధించిన ఒప్పంద పత్రాలు, లైసెన్స్‌లు, వాటి సంరక్షణకు సంబంధించిన విధివిధానాల పత్రాలు అందజేశారు. శాస్త్రో క్తంగా గజ పూజ నిర్వహించిన అనంతరం దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే పేర్లు కలిగిన కుంకీ ఏనుగులను పవన్‌కళ్యాణ్ స్వీకరించారు. అప్పగించారు. కర్ణాటకకు చెంది న మావటీలు రెండునెలల పాటు కుంకీ ఏనుగులతో ఉండి ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని ఏనుగులు ఇవ్వడానికీ సిద్ధమని ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కర్ణాటక ఇచ్చిన కుంకీ ఏనుగుల ఆరోగ్య సంరక్షణ బాధ్యతను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తానని పవన్‌కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఇరు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## లెదర్ పార్కులను త్వరగా పూర్తిచేయాలి

- చర్మకారుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం
- లిడ్ క్యాప్‌లో సిబ్బందిని నియమించాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి(చైతన్యరథం): చర్మకారుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రకాశం జిల్లా యడవల్లి, కృష్ణా జిల్లా జి.కోడూరులో లెదర్ పార్కులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ లెదర్ పార్కులు పూర్తయితే వేలాది మంది చర్మకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. లిడ్ క్యాప్‌లో అవసరమైన సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ప్రభుత్వ సంస్థలకు అవసరమైన లెదర్ ఉత్పత్తులు లిడ్ క్యాప్ ద్వారానే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించా రు. ఈ సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, మేనేజింగ్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ పాల్గొన్నారు.

## గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని తొలగించబోం

- సచివాలయాల సంఖ్యను కుదించే ఆలోచన ప్రభుత్వానికి లేదు
- సచివాలయాల ద్వారా రియల్ టైంలో ప్రజలకు మరిన్ని సేవలు
- ఎబిసి కేటగిరీలుగా సచివాలయాల సిబ్బంది సర్దుబాటుకు చర్యలు
- సిబ్బందిని సర్దుబాటు చేశాకే బదిలీలు చేపడతాం
- పనితీరు నిరంతర పర్యవేక్షణకు మూడంచెల విధానం
- సాంఘిక సంక్షేమ మంత్రి బాల వీరాంజనేయ స్వామి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులెవరినీ తొలగించబోమని.. వాళ్ల సంఖ్యను తగ్గించే ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల రేషనలైజేషన్‌కు ఇటీవల జీవో జారీ చేయడం జరిగిందని, సచివాలయాల ద్వారా రియల్ టైంలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించే విధంగా వాటిని తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. ఇందుకుగాను సచివాలయాలను ఎబిసి కేటగిరీలుగా విభజించామని, ఆప్రకారం సిబ్బందిని సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. 2500 జనభాగల గ్రామ సచివాలయంలో ఆరుగురు సిబ్బంది, 3000 జనాభా గల సచివాలయాల్లో ఏడుగురు, 3వేలకు పైన జనాభా కలిగిన సచివాలయాల్లో ఎనిమిది సిబ్బంది ఉండేలా విభజించామని, అంతేగాక క్లస్టర్ విధానాన్ని అనుసరించడం జరుగుతుందన్నారు. అందుకు అనుణంగా సిబ్బందిని సర్దుబాటు చేశాక వారి బదీలను చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అందుకే ప్రస్తుత సాధారణ బదిలీల సమయంలో సచివాలయాల సిబ్బంది బదిలీల ప్రక్రియను చేపట్టబోమని అన్నారు. ప్రస్తుతం కొన్ని సచివాలయాల్లో 10మంది వరకూ సిబ్బంది ఉండగా కొన్నిచోట్ల ముగ్గురు నలుగురు సిబ్బందితో కూడా అవి నడుస్తున్నాయని చెప్పారు. దానివల్ల కొన్నిచోట్ల ఎక్కువ పని ఒత్తిడి, కొన్నిచోట్ల తగిన పనిలేని పరిస్థితులు ఉన్నాయని.. అలాంటి సమస్యలన్నిటినీ పరిష్కరించి సిబ్బంది అందరికీ పూర్తిస్థాయిలో పని కల్పించి తద్వారా ప్రజలకు రియల్ టైంలో మరిన్ని సేవలు సకాలంలో అందేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి వీరాంజనేయ స్వామి పునరుద్ఘాటించారు.

అదేవిధంగా త్వరలో మూడంచెల విధానాన్ని అమలులోకి తీసుకురానున్నట్టు మంత్రి వీరాంజనేయస్వామి వెల్లడించారు. అనగా జిల్లా, మండల, అసెంబ్లీ నియోజకర్గస్థాయిలో ప్లానింగ్ బోర్డులు ఏర్పాటుచేసి జిల్లాస్థాయిలో జిల్లా అధికారి, మండలస్థాయిలో ఎంపిడిఓ, నియోజకవర్గ స్థాయిలో ఒక అధికారికి కొంతమంది సిబ్బిందిని ఇచ్చి వారి ద్వారా గ్రామ వార్డు సచివాలయాల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి బాలవీరాంజనేయ స్వామి మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

# నెలరోజుల పాటు యోగాంధ్ర

- సినీ, ఇతర రంగాల ప్రముఖులతో అవగాహన
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- రాజమండ్రిలో కార్యక్రమం ప్రారంభం






రాజమండ్రి (చైతన్యరథం): యోగాంధ్ర-2025 థీమ్‌తో నెలరోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కల్పిస్తామని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సినీరంగ ప్రముఖులు, మహి ళలు, విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. నగరంలోని గౌతమీ ఘాట్‌లో బుధవారం యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా ప్రారంభ మైంది. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్ర మాన్ని ప్రారంభించారు. విశాఖపట్టణంలో జూన్ 21న నిర్వహించే అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని వెల్లడించా రు. మే 21 నుంచి జూన్ 21 వరకు నెలరోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగ సాధనపై గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో యోగాకు సంబంధించి వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్లు చెప్పారు. జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొంటారని, ఆ సభకు 5 లక్షల మంది పాల్గొని యోగా అభ్యసిస్తారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో యోగాభ్యాసానికి నాంది పలకాలని నిర్ణయించినట్లు చెప్పారు. మోదీ పర్యటన ఏర్పాట్లకు ఐదుగురు మంత్రులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీలో తాను ఒక సభ్యుడినని తెలిపారు. కమిటీ ద్వారా రాబోయే రోజుల్లో అద్భుత కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కూచిపూడి కళా నృత్య కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ డి.నరసింహకిషోర్, జేసీ చిన్నరాముడు, కమిషనర్ కేతనగార్గ్, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఆర్డీవో కృష్ణనాయక్, డీఎస్పీ భవ్య కిషోర్, ఇతర జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### విజయనగరంలో యోగాంధ్ర ప్రారంభం

నెలరోజులపాటు నిర్వహించే యోగాంధ్ర కార్య క్రమాలకు బుధవారం నుంచి జిల్లా కేంద్రంలో శ్రీకారం చుట్టారు. నగరంలోని రాజీవ్ స్టేడి యంలో యోగాంధ్ర యోగాసనాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్, శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులునాయుడు ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్క ర్ మాట్లాడుతూ యోగా జీవితంలో భాగం కావాలని, యోగా వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై నెలరోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని వివరించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాల్లో అన్నివర్గాలను భాగస్వాములు చేస్తూ బుధవారం నుంచి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేదు మాధవన్, జిల్లా అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు. యోగ శిక్షకులు యోగాసనాలు వేయించారు.

చైతన్యరథం

# విశాఖకు సెమీ రింగ్ రోడ్డు

**- మంత్రి నారాయణ వెల్లడి**



విశాఖపట్నం (చైతన్య రథం): భోగాపురం ఎయిర్‌పోర్టు వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ ఎయిర్పోర్టును అనుసంధానిస్తూ 22 రోడ్లు ప్రతిపాదించామని, వాటిలో 15 రోడ్లు పూర్తవుతున్నాయని తెలిపారు. 115 రోజుల్లో మిగిలిన ఆరు రోడ్లకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసి, జాతీయ రహదారి సంస్థతో సమన్వయం చేసుకొని పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులపై మంత్రి మీడియాతో మాట్లాడారు.

"టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ.7వేల కోట్లు కావాలి. వైకాపా హయాంలో అప్పులు చేసి వాటిని పక్కదారి పట్టించారు. 2014-2019 మధ్య 7లక్షల టిడ్కో ఇళ్లు ప్రతిపాదించాం. అవి వైకాపా హయాంలో ఆగిపోయాయి. కేవలం 2 లక్షల ఇళ్లు కూడా పూర్తిచేయలేకపోయారు. ఎంత ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇళ్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఈ దసరాకి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. ప్రతి ఇంటికీ నీరిచ్చేలా 2021లో అమృత్ పథకం కోసం కేంద్రం నిధులిస్తే వైకాపా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి మళ్లీ నిధులు వచ్చేలా చేశారు. రూ.834 కోట్ల పనులు అమృత్ పథకం కోసం నిర్దేశించాం. కొద్ది నెలల్లో అమృత్ పథకం ద్వారా సర్ఫేస్ వాటర్ వస్తాయి. విశాఖ మెట్రోకి సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలు పెడతాం. డబుల్ డెక్కర్ మెట్రో కింద డీపీఆర్ ఇచ్చాం. కోటిమంది ప్రజలున్న హైదరాబాద్‌కు రింగురోడ్డు ఉంది. అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మిస్తాం"అని మంత్రి నారాయణ తెలిపారు.

# పశువులకు గడ్డి లేకుండా చేశారు

**- పశువుల మేత భూముల కబ్జాపై చర్యలు తీసుకోండి**
**- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల స్వీకరణ**
**- అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామన్న పిల్లి మాణిక్యరావు**



మంగళగిరి (చైతన్య రథం): వందల ఎకరాల పశువుల మేత భూమిని అధికారులే అక్రమంగా ఇతరులకు ఆన్‌లైన్‌చేసి తమ పశువుల మేతకు భూములు లేకుండా చేశారని.. దీనిపై ఉన్నతాధికారులు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా రాజుపాలెంకు చెందిన పలువురు రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, పశువుల మేతకు భఇములు వదలాలని మర్రిపూడి మండలం గుండ్ల సముద్రం పంచాయతీ రాజుపాలెం రైతులు అర్జీ సమర్పించారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణలో ఆ ప్రాంత రైతులు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావుకు అర్జీ ఇచ్చారు. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం ఉప్పేరులో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుధాకర్, మస్టర్లలో అక్రమాలకు పాల్పడటమే కాకుండా.. ఆడవారిపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన వ్యక్తులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం గుండ్ల సముద్రానికి చెందిన మల్లాపురం వెంకట్రావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇస్తూ.. తాతల నుంచి సాగుచేసుకుంటున్న భూమిని తమ పేరుమీద ఆన్‌లైన్ చేయిస్తానని మాజీ ఎంపీటీసీ తమవద్ద పట్టా కాగితాలు తీసుకెళ్లాడని, ఆ భూమిని మరొకరిపేరిట ఆన్‌లైన్ చేయించి మోసం చేశాడని వాపోయాడు. అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. భూ సమస్యలతోపాటు పలువురు పింఛన్, రేషన్ కార్డు సమస్యలపై అర్జీలు ఇవ్వగా, మరికొందరు ఆర్థిక లావాదేవీల మోసాలపై అర్జీలు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు. వినతులు స్వీకరించిన చైర్మన్ అధికారులతో ఫోన్లలో మాట్లాడి అర్జీదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజా భాగస్వామ్యం కావాలి

- **పాత భవనాల్లో వైరింగ్‌పై జాగ్రత్తలు తీసుకోవాలి**
- **ప్రతి గదికి ఎంసీబీలను ఏర్పాటు చేసుకోవాలి**
- **ఎర్తింగ్, స్మోక్ డిటెక్టర్లు, ఎగ్జాస్ట్ ఫ్యాన్‌లు ఉండాలి**
- **ప్రతి భవనానికి కచ్చితంగా బ్రీతింగ్ బాల్కని ఉండాలి**
- **విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల డీజీ మాదిరెడ్డి ప్రతాప్**



విజయవాడ (చైతన్యరథం): వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉం టుందని.. ప్రజలు కూడా అగ్ని ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని ఏపీ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ పిలుపుని చ్చారు. రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బుధవా రం మీడియా సమావేశం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని పెద్ద పెద్ద నగరాల్లోని పాత భవనాల్లో అనుకోని అగ్నిప్రమాదం సంభవిస్తే ప్రమాద స్థాయి ఎక్కువగా ఉంటుందని, రహదారులు ఇరుకుగా ఉండటం, షాపులపై అంతస్థుల్లో నివాసగృహాలు ఉండటం ఇలా ప్రమాదానికి పలు కారణాలు ఉంటున్నాయన్నారు. ఇటీవల హైదరాబాద్ చార్మినార్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో మృతుల సంఖ్య అధికంగా ఉండటానికి కూడా ఇవే కారణాలుగా తెలిపారు. మన రాష్ట్రంలోనూ విజయవాడ, విశాఖ, తిరుపతి తదితర పెద్ద పట్టణాల్లో సైతం ఈ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ ముం దు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించినవారిమవుతామని వివరించారు. పాత భవనాల్లోని విద్యుత్ వైరింగ్ ఇప్పుడు మనం వాడుతున్న విద్యుత్ ఉపకరణాల లోడ్‌ను తట్టుకునే విధంగా మార్పు చేసుకోవాలని కోరారు. దీంతో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలను సగానికి పైగా తగ్గించవచ్చన్నారు. నూతన, పాత భవనాల్లో ఎఫ్ఆర్ఎల్ ఎస్ వైర్‌ను వాడటం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందన్నారు. అలాగే ప్రతి గదికి మైక్రో సర్క్యూట్ బ్రేకర్స్ (ఎంసీబీ)లను ఏర్పాటు చేసుకోవాలని, ఏసీలను బిగించే సమయంలోనే వైర్ కెపాసిటీని ఒక సారి పరిశీలించాలని, అలాగే ప్రతి భవనానికి ఎర్తింగ్ చేయించుకో వాలని కోరారు. తక్కువ ఖర్చుతో వీటిని అమర్చుకుంటే నిశ్చింతగా ఉండచ్చని తెలిపారు.

షార్ట్ సర్క్యూట్ లేదా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువగా పొగ కమ్ముకోవడంతో ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని, కావున ప్రతి గృహంలో స్మోక్ మేనేజ్ మెంట్ లో భాగంగా స్మోక్ డిటెక్టర్లు, ఎగ్జాస్ట్ ఫ్యాన్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి గృహానికి బ్రీతింగ్ బాల్కానీ ఏర్పాటు చేసుకుంటే అధిక ఫలి తం ఉంటుందన్నారు. శ్రీకాకుళంలో ఓ షాపింగ్ మాల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది లోపలకు వెళ్లడానికే ఆరుగంటల సమయం పట్టిందని, లోపల ఉన్న దుస్తులు కాలడంతో అధిక పొగ కమ్మేసిందని, దీంతో చాలామంది ఊపిరాడక ఇబ్బంది పడ్డారన్నారు. ఈ పరిస్థితి ఇతర ప్రాంతాల్లో తలెత్తకుండా ప్రతి అపార్ట్‌మెంట్ ఎన్‌వోసీ ఇచ్చే సమయంలోనే అన్ని ఏర్పాట్లు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో పాటిస్తున్న నిబంధనలు ప్రజల మేలు కోసమేనన్నారు. ఈ సమావే శంలో అగ్నిమాపక శాఖ డైరక్టర్ డి.మురళీమోహన్, అడిషనల్ డైరక్టర్ టి.ఉదయ్‌కుమార్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె.వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# మావోల అగ్రనేత నంబాల ఎన్‌కౌంటర్

**'ఎక్స్' వేదికపై ప్రకటించిన కేంద్ర హోంమంత్రి షా**





ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్‌లో ప్రకటించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు.. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉంది.

### ఇదో మైలురాయి: అమిత్ షా

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముక నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు.. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శిస్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

### అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తుడు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబాల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం దక్కలేదు. ఈ ఘటనలో 74మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27మంది మరణించారు.

## విశాఖలో యోగా డే: 24మంది అధికారులకు బాధ్యతలు

అమరావతి (చైతన్య రథం): విశాఖపట్నం ప్రధాన వేదికగా 'విశ్వమంతా యోగాతో ఆరోగ్యం' అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత భారీగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభు త్వం కార్యాచరణ సిద్ధం చేసింది. జూన్ 21న నిర్వహించే కార్యక్రమా నికి ప్రధాని మోదీ రానుండటంతో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. విశాఖలో యోగా దినోత్సవం నిర్వహణపై అధికారులకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ప్రధాని మోదీ హాజరయ్యే కార్యక్రమానికి నోడల్ అధికారిగా.. వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబుకు బాధ్యతలు అప్పగించారు. యోగా డే నిర్వహణ, సీఎంవోతో సంప్రదింపులు, ప్రొటోకాల్ వ్యవహారాలను కృష్ణబాబు పర్యవేక్షించను న్నారు. యేగా డే ఏర్పాట్లు, సమన్వయ బాధ్యతలను విశాఖ కలెక్టర్‌కు అప్పగించారు. సీఎం కార్యక్రమం రూపకల్పన బాధ్యతలను సాధారణ పరిపాలనశాఖ ముఖ్యకార్యదర్శి చూడను న్నారు. మొత్తం 24మంది అధికారులకు బాధ్యతలు అప్పగిస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2కోట్లకు పైగా ప్రజలను సామూహిక యోగా కార్యక్ర మంలో భాగస్వాములను చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. సూరత్‌లో 2023లో 1.53 కోట్లమందితో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా నెలకొల్పిన రికార్డును అధిగమించే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తోంది. విశాఖనుంచి శ్రీకాకుళం వరకు ఉన్న తీరప్రాంతం వెంబడి ప్రధానితో పాటు 5 లక్షల మంది పాల్గొని.. గిన్నిస్ రికార్డు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించింది.

## ఏపీ ఆర్థిక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్ని ప్రమాదం

మంగళగిరి (చైతన్య రథం): ఏపీ ఆర్థిక శాఖ ప్రధాన కార్యాలయమైన నిధి భవన్‌లో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. ఉద్యోగులంతా విధుల్లో ఉండగానే భవనం రెండో అంతస్తులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో సుమారు 300మంది ఉద్యోగులు భయంతో కిందికి పరుగులు తీశారు. సెంట్రల్ ఏసీలో షార్ట్ సర్క్యూటే కారణమని భావిస్తున్నారు. ఈ ప్రమాదంతో కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు, దస్త్రాలు కాలిపోయి ఉండొచ్చని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల జీతభత్యాలు, వివిధ శాఖలకు సంబంధించిన లావాదేవీల బిల్లులు ఉండటంతో ఎంత నష్టం జరిగిందనేది ఇంకా అంచనా వేయలేదు. ఆన్‌లైన్ సిస్టం అయినప్పటికీ కంప్యూటర్లు కాలిపోవడంవల్ల లావాదేవీలకు సంబంధించిన పూర్తి సమాచారం మంటల్లో కాలిపోయి ఉండొచ్చని ఉద్యోగులు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది మినహా ఎవరినీ లోపలికి అనుమతించడం లేదు.

## టీచర్ల బదిలీలకు ఉత్తర్వులు

అమరావతి (చైతన్యరథం): ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం మంగళవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానోపాధ్యాయులు ఐదేళ్లు, ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ కావలసి ఉంటుందని పేర్కొంది. కేటగిరి-1కి ఒక పాయింట్, కేటగిరి-2కి రెండు పాయింట్లు, కేటగిరి-3కి మూడు పాయింట్లు, కేటగిరి-4కి ఐదు పాయింట్లు, ఐదు స్టేషన్ పాయింట్లు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సర్వీస్ పాయింట్లు ఏడాదికి 0.5గా పేర్కొంది. మే 31నాటికి ఖాళీలు, పదవీ విరమణ చేసే స్థానాలు, హేతుబద్ధీకరణ ఖాళీలు, తప్పనిసరిగా బదిలీ అయ్యే స్థానాలు, ఏడాదికిపైగా గైర్హాజరైన టీచర్ల ఖాళీలు, స్టడీ లీవ్ ఖాళీలను చూపించినున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

# తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీక టీడీపీ

**● ఆముదాలవలసలో ఎమ్మెల్యే కూన ఆధ్వర్యంలో మినీ మహానాడు**



ఆమదాలవలస (చైతన్యరథం): తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా పుట్టిన పార్టీ, పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించే పార్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ప్రతి క్షణం తపించే గొప్ప పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని రాష్ట్ర పీయూసీ ఛైర్మన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ వెల్లడించారు. బుధవారం నియోజకవర్గ పరిధిలో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభ ప్రారంభ సమయంలో నందమూరి తారక రామారావుపై ప్రత్యేకంగా రూపొందించిన నందమూరి శతకం పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం కూన రవికుమార్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ యొక్క గొప్ప సంప్రదాయంలో భాగమైన మహానాడు నిర్వహించే ముందు ఆయా నియోజకవర్గాల్లో మినీ మహానాడు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ లక్ష్యాలను, ఆదర్శాలను ప్రజల్లోకి మరింత ఉత్తేజంతో తీసుకెళ్లేందుకు మహానాడు, మినీ మహానాడు ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని కూన రవికుమార్ తెలిపారు.

# తెలుగు ప్రజల సత్తా చాటిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్

**● నరసన్నపేట నియోజకవర్గ మినీ మహానాడులో బగ్గు రమణమూర్తి**



పోలాకి (చైతన్యరథం) : తెలుగు ప్రజల సత్తాను ప్రపంచానికి చాటిన వ్యక్తి టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత సీఎం ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. రాళ్లపాడు గ్రామ సమీపంలోని జీవన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నరసన్నపేట నియోజకవర్గ మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తర్వాత దివంగత కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు పార్టీని కేంద్ర స్థాయిలో ముందుకు నడిపించారన్నారు. తండ్రి ఆశయాలతో ఆయన కుమారుడు రామ్మోహన్‌నాయుడు చిన్న వయసులో కేంద్రమంత్రి స్థాయికి ఎదిగి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం, పార్టీ కోసం నిద్రాహారాలుమాని సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కడపలో నిర్వహించనున్న మహానాడుకు తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నరసన్నపేట నియోజవర మినీ మహానాడు పరిశీలకుడు కోయిలడ వెంకటేశ్వరరావు, పార్టీ సమన్వయకర్త బగ్గు అర్చన, కాళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, టీడీపీ నేతలు ఎంవీనాయుడు, కేవీరమణ, డి.తేజ, జగదీశ్వరరావు, బీబీరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### క్రమశిక్షణకు మారుపేరు టీడీపీ : పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం (చైతన్యరథం): పాలన సంస్కరణలకు, సంక్షేమానికి శ్రీకారం చుట్టి పార్టీలకు మార్గదర్శకంగా టీడీపీ నిలిచిందని, క్రమశిక్షణ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నంలో మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన ఘనత దివంగత సీఎం, పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు దక్కిందన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.650 కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిఅర్పించారు. పలు అంశాలపై తీర్మానం చేశారు. టీడీపీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు మృతి చెందితే మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.50 వేలు బీమా సౌకర్యాన్ని వ్యక్తిగతంగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌ను చూస్తే జాలేస్తోంది: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): జగన్‌ను చూస్తే జాలేస్తోందని.. ఆయన ఇప్పటికీ ఊహల్లోనే బతుకుతున్నారని తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి నిన్న చేసిన వ్యాఖ్యలు చూస్తే అధికారులను బెదిరించినట్లు కనిపిస్తుందని అన్నారు. బుధవారం విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడారు. జగన్ బెదిరింపు రాజకీయాలకు దిగుతున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి మారలేదనడానికి ఆయన మాటలే నిదర్శనమని అన్నారు. చట్టం తన పని తాను చేసుకు పోతుందని చెప్పారు. జగన్ హయాంలో అడ్డంగా పనులు చేసిన వారందరూ జైలుకు వెళ్లారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ ఒకటే మాట చెబుతూ బతికేస్తున్నారని.. ఆయన మాట్లాడే మాటలు మాత్రం మారడం లేదని అన్నారు. కుదిరితే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి ప్రజా సమస్యల మీద పోరాడాలని అన్నారు. తమ ప్రభుత్వానికి సూచనలు, ఇవ్వాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు.

# సమన్వయంతో ముందుకు వెళ్లాలి : అశోక్ గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): టీడీపీ నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజు పాల్గొన్నారు. విజయ కోసం మెసానిక్ టెంపుల్ వద్ద నియోజకవర్గ మహానాడు జరిగింది. ఇటీవల మరణించిన జవాన్లకు నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడాలని అశోక్ సూచించారు. సమన్వయంతో ముందుకెళితే మంచి విజయాలు సాధించగలరన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా ధ్వంసం చేసిందని, సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారని చెప్పారు. తాను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు మహానాడుకు హాజరు కాలేకపోయానని, ఈ సారి తప్పనిసరిగా వెళ్తానన్నారు. మత్తు పదార్థాల కారణంగానే ఉగ్రవాదం పెరుగుతోందని చెప్పారు. వైకాపాలో ప్రజాప్రతినిధులు డ్రగ్స్ సరఫరాను ప్రోత్సహించారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, నాయకులు ఐవీపీ రాజు, కనక మహాలక్ష్మి, కర్రోతు నర్సింగరావు, ప్రసాదుల వరప్రసాద్, ఆల్తి బంగారుబాబు ఉన్నారు.

# విజయనగరంలో ఘనంగా అంతర్జాతీయ యోగాదినోత్సవం



విజయనగరం (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న విషయం తెలిసిందే. అయితే బుధవారం ఆయుష్, ఎన్సైకే, సెట్విజ్ శాఖల ఆధ్వర్యంలో విజయోత్సవ రాజీవ్ మైదానంలో యోగా డే మాసోత్సవాలను ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కొనసాగుతున్నారు. వారంతా విద్యార్థులు, యువతతో కలిసి యోగాసనాలు వేశారు.

# ఈనెల 31న పాడేరులో సీఎం పర్యటన

పాడేరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 31న అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు విచ్చేయనున్నారు. జూన్ నెల సామాజిక పెన్షన్ల పంపిణీని ఇక్కడే ప్రారంభించనున్నారు. అలాగే జిల్లా కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించి, లక్ష ఎకరాల్లో కాఫీ తోటల అభివృద్ధి, జీవో నంబర్ 3కి ప్రత్యామ్నాయ జీవోపైనా సీఎం చంద్రబాబునాయుడు ప్రకటన చేస్తారని తెలుస్తోంది.

# పాలకొండలో ఘనంగా మినీ మహానాడు... పెద్దఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు



పాలకొండ (చైతన్యరథం): నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన పాలకొండలో మినీ మహానాడు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదటిగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఇటీవల మరణించిన కార్యకర్తల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని ఆమోదించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ టీడీపీ అని అన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా తెలుగు ప్రజల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించిందన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీలలో కడపలో నిర్వహించబోయే పసుపు పండు మహానాడును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు హర్షవర్ధన్, పరిశీలకులు కలమట సాగర్‌బాబు, ఇన్‌ఛార్జ్ భూదేవి, ఖండాపు వెంకటరమణ, కర్నెన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా ఎజెండా : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కారమార్గాన్ని చూపారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కూటమి పాలనలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని, ఐదేళ్ల వైసీపీ పాపాలు నేడు పండాయన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులు సైతం నేడు జైలుకుపోతున్నారని అన్నారు.

# టీడీపీని మరింత బలోపేతం చేయడమే నా లక్ష్యం : చింతమనేని

●దెందులూరులో ఘనంగా మినీ మహానాడు కార్యక్రమం... పెద్దఎత్తున పాల్గొన్న శ్రేణులు



దెందులూరు (చైతన్యరథం): "కార్యకర్తల ఉప్పొంగిన ఉత్సాహం నడుమ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం బుధవారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ తదితరులు పాల్గొన్నారు. సభా వేదికపై నుంచి నాయకులు తెలుగుదేశం పార్టీ జెండాలను ఊపుతూ విజయకేతనాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు ఆగిపోయి... రాష్ట్రం దిక్కుతోచని స్థితిలో ఇబ్బందులు పడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరీ పాలన చూసి పారిశ్రామికవేత్తలు భారీగా రాష్ట్రానికి తరలివస్తున్నారని, రాష్ట్రానికి పెట్టుబడులు కూడా భారీగా వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు ఎంతో మెరుగ్గా కొనసాగే అవకాశం ఉందని, గ్రామాలను అభివృద్ధి చేయడం ప్రజలకు సంక్షేమాన్ని అందించడం లక్ష్యంగా రాష్ట్రంలో కూడా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల సైతం గమనిస్తున్నారని అన్నారు. వచ్చే పాఠశాలల ప్రారంభ సమయం నాటికి తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేయనున్నామని మంత్రి పార్థసారథి తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ "మాట కొంత కటువుగా అనిపించినా కూడా, ఆయన ఆవేశమంతా కూడా ప్రజల సమస్యను తీర్చడం కోసమే తప్ప, ఎవరి పైన ఎటువంటి ఆక్రోశం ఉండదని, ప్రజల సమస్యలపై అంతగా స్పందించే హృదయం కలిగి ఉండడం కూడా ఎంతో గొప్ప అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీరును అభినందించారు.

**చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్ మాట్లాడుతూ...** "ఎప్పుడు ఎంతో ఆప్యాయంగా పలకరించే దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అంటే తనకు ఎంతో అభిమానం అని, సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అంటూ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని కూడా భూస్థాపితం చేసి ఆనాడు అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారని, ప్రభుత్వ పథకాల అమలులో ఎన్నో చారిత్రాత్మక మార్పులు తెచ్చి అన్న నందమూరి తారక రామారావు పరిపాలన అందించారని అన్నారు. అనంతరం టెక్నాలజీని, ఐటీ రంగాలను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత సంక్షేమాన్ని అందిస్తూ స్వర్ణాంధ్ర కోసం పరిపాలన కొనసాగించిన నారా చంద్రబాబునాయుడు నాయకత్వం తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం చేసిందన్నారు.

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ...** నియోజకవర్గంలోని నాలుగు మండలాలు అంటే మంచానికి కలిగిన నాలుగు కోడులు లాగా నాలుగు పాదాలు లాగా సమ ప్రాధాన్యత కలిగినటువంటి అంశమని, పార్టీలో ఎటువంటి వర్గ విభేదాలు కొటరీలు లేకుండా కేవలం కార్యకర్తల సంక్షేమం, తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా దెందులూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. రాజకీయపరంగా మండల పార్టీలు గ్రామ పార్టీల కమిటీ ఏర్పాటులో మార్పులు చేర్పులు జరిగినా కూడా అవి ఏవి కూడా ఏ ఒక్కరినీ వ్యక్తిగతంగా విభేదించినట్లు కాదని, ప్రతి అంశంలో కూడా ప్రతి కమిటీల ఏర్పాటులో కూడా స్థానిక కార్యకర్తలు నాయకులను కూడా భాగస్వామ్యం చేస్తూ వారందరి ఏకాభిప్రాయం మేరకే కమిటీలను కూడా నియమించడం జరుగుతుందని ప్రభాకర్ తెలిపారు. ఈనెల 28వ తేదీన జరగనున్న కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గం నుంచి తరలి వెళ్లే కార్యకర్తలకు భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడం కోసం తాను రెండు రోజులు ముందుగానే కడపకు చేరుకొని అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షణ జరుగుతుందని, నియోజకవర్గం నుంచి తరలివచ్చే శ్రేణులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేస్తున్నామని, దెందులూరు నియోజకవర్గం నుంచి భారీగా టీడీపీ శ్రేణులు మహానాడుకు తరలి వెళ్ళనున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

# తెలుగు విశ్వవిద్యాలయం సాధించగలిగాను

● ఎమ్మెల్యేగా గర్వపడుతున్నాను : ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): చారిత్రక, సాంస్కృతిక, కళా రాజధాని రాజమండ్రికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాధించగలిగానని సిటీ ఎమ్మెల్యేగా దీనికి గర్వపడుతున్నానని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి కేంద్రంగా తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది కూటమి ప్రభుత్వ విజయమని అన్నారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర విభజన సమయంలో పదేళ్ళపాటు హైదరాబాద్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఇకపై రాజమండ్రి కేంద్రంగా ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ తాను 2024 ఆగస్టు 5న ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రతిపాదన పంపించానని, దీనిపై పూర్తి వివరాలు పంపించాలని ఆయన సూచించడంతో 2024 సెప్టెంబర్ 17వ తేదీన అన్ని వివరాలు అందచేసినట్టు తెలిపారు. ఆనాడు లోకేష్ తాత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ విశ్వవిద్యాలయం స్థాపిస్తే నేడు ఆయన మనవడు లోకేష్ దీనికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకుని మన తెలుగు వారసత్వం, చరిత్ర ప్రతిబింబించేలా రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించాలని కోరినట్టు ఆయన చెప్పారు. దీంతోపాటు బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, ఆంధ్ర మహిళా సంస్కృత కళాశాల ఏర్పాటు కావాలని కోరామని ఆయన చెప్పారు. దీనివల్ల బిఎ తెలుగు అభ్యర్థులకు ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుందని సదనం కళాశాల పరిశీలనకు వెళ్ళిన సమయంలో కొందరు విద్యార్థులు చెప్పారని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఇవి కూడా ఏర్పాటు చేయాలని కోరానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. రాజ రాజనరేంద్రుడు పరిపాలించిన రాజమహేంద్రికి పూర్వవైభవం తెచ్చేందుకు తెలుగు విశ్వవిద్యాలయం ఇక్కడకు వచ్చే విధంగా తనవంతు చేసినకృషి ఫలించినందుకు గర్వంగా ఉందని, ఇది కూటమి ప్రభుత్వ విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయానికి రాజమండ్రితో పాటు శ్రీశైలం, కూచిపూడిలో కూడా కేంద్రాలు ఉన్నాయని, వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాజమండ్రి క్రైం హబ్‌గా మారితే కూటమి అధికారంలోకి రాగానే కల్చరల్ హబ్‌గా మార్చుతామని ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు తెలుగు విశ్వ విద్యాలయం సాధించి చూపించానని ఆయన సగర్వంగా చెప్పారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, వై.శ్రీను, కొయ్యల రమణ, బుడ్డిగరవి, మరుకుర్తి రవియాదవ్, మొకమాటి సత్యనారాయణ, అడబాల రామకృష్ణారావు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ముమ్మిడివరం (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని, అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల కాలంలోనే రాజధాని అమరావతి నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టు పనులు వంటి ఎన్నో పనులకు నిధులు మంజూరు చేయించి ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ముమ్మిడివరం విష్ణాలయం సెంటర్‌లోని డీఎల్ఎఫ్ ఫంక్షన్ హాలులో మంగళవారం సాయంత్రం జరిగిన మినీమహానాడు సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు 24గంటలు శ్రమిస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో రూ.30కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని, రూ.3కోట్లతో అధ్వానంగా ఉన్న ఆర్అండ్‌బీ రోడ్ల మరమ్మతులు చేశామన్నారు. అన్నక్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించామన్నారు. రూ.25కోట్లతో 37ప్రదేశాల్లో రక్షిత మంచినీటి ట్యాంకులు, పైపులైన్లు నిర్మాణం, రూ.161కోట్లతో ఏఐఐబీ నిధులతో నగర పంచాయతీలో సమగ్ర మంచినీటి సరఫరా పథకం నిర్మాణం, ఓఎన్జీసీ నష్టపరిహారం కింద చేపల వేట మీద ఆధారపడిన 20వేల మందికి రూ.133కోట్లు పంపిణీ చేశామన్నారు. రూ.3కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతులు, కొత్త రోడ్డు నిర్మాణం. పాత ఇంజరం వద్ద రూ.3కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్డు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టామన్నారు. కడపలో 27, 28, 29తేదీల్లో జరిగే మహానాడుకు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివరావాలన్నారు. మరో ముఖ్య అతిథి మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఏర్పాటైన పార్టీ టీడీపీ అని అన్నారు. చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడని, ఆయనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే 17 తీర్మానాలు ప్రవేశపెట్టారు.

# మహానాడు కార్యకర్తలకు నిజమైన పండుగ

మలికిపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నిజమైన పండుగ మహానాడు అని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. లక్కవరం ఎంజీ గార్డెన్స్‌లో అడబాల యుగంధర్ అధ్యక్షతన జరిగిన రాజోలు నియోజకవర్గ మహానాడులో ముఖ్యఅతిథిగా రాజశేఖరం మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు మూల స్తంభాలని, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. స్వర్గీయ అన్న ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పేదలకు కూడు, గూడు, నీడ అందించి ఒక చరిత్ర సృష్టించిన మహా నాయకుడు అన్నారు. ఎన్టీఆర్ మహిళలను, బడుగు, బలహీనవర్గాలను అన్నివిధాలా ముందుకు నడిపించారని, అదే బాటలో సీఎం చంద్రబాబునాయుడు నడుస్తూ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజారంజక పాలన జరుగుతుందని, ఇది నిజమైన ప్రజా ప్రభుత్వమని, రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు బహిరంగ సభకు రాజోలు నియోజకవర్గం నుంచి వేలాదిగా రావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం మహానాడులో రైతు, మహిళా, యువత, పంచాయతీరాజ్, చంద్రన్న బీమా, బీసీల కోసం, ఎస్సీల కోసం తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది : గిడ్డి

పి.గన్నవరం (చైతన్యరథం): రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్న వరం శివారు తాటికాయలవారిపాలెం బూరుగు చానల్ పరిధిలో ఆయన పూడిక తీత పనులను ఎమ్మెల్యే ప్రారంభించి అనంతరం మాట్లాడారు. కాల్వలకు నీటి కట్టేయడంతో తొలుత పూర్తిగా అస్తవ్యస్థంగా ఉన్న కాల్వల్లో పూడికతీత పనులు ప్రారంభిచామన్నారు. తాటి పాక ఇరిగేషన్ సెక్షన్ పరిధిలో పి.గన్నవరం, మామిడికుదురు మండలాలకు సంబంధించి కొర్లగుంటలో డ్రైన్ నిర్మాణానికి రూ.10లక్షలు, బూరుగుచానల్, బొడపాటి చానల్ పరిధిలో పూడికతీత పనులకు రూ.5లక్షలు, హస్పటల్ చానల్ పరిధిలో పూడికతీతకు రూ.3లక్షలు, ఏనుగుకాల్వ, ముంగండపాలెం కాల్వల్లో పూడి కతీతకు రూ.4లక్షలు, మొండెపులంక తూర్పు, పశ్చిమ కాల్వల్లో పూడికతీతకు రూ.4లక్షలు, లూటుకుర్రు, మాకనపాలెం కాల్వల్లో పూడిక తీతకు రూ.4లక్షల నిధులు మంజూరైనట్లు తెలి పారు. కాల్వలకు నీరువచ్చే నాటికి పనులు పూర్తి చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ ఆర్.నాగేంద్రకుమార్, జేఈ సుందర్‌సింగ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్య క్షుడు చొల్లంగి సత్యనారాయణమూర్తి, నీటి సంఘం అధ్యక్షుడు కె.సత్యనారాయణరాజు, సంసాని పెద్దిరాజు, వాసంశెట్టి కుమార్, శేరు శ్రీను బాబు, తాటికాయల శ్రీనివాసరావు, నేరేడిమిల్లి రఘు, కోట రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ

పాతపట్నం (చైతన్యరథం): పాలన సంస్కరణలకు, సంక్షేమానికి శ్రీకారం చుట్టి పార్టీలకు మార్గదర్శకంగా టీడీపీ నిలిచిందని, క్రమశిక్షణ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మంగళవారం పాత పట్నంలో మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన ఘనత దివంగత సీఎం, పార్టీ వ్యవస్థాప కుడు ఎన్టీఆర్‌కు దక్కింద న్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.650 కోట్లు నిధు లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# అధికారులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోం : కేశినేని శివనాథ్



తిరువూరు (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులపై చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. జగన్ ప్రజాప్రతినిధిగా హుందాగా మాట్లాడాలని హితవు పలికారు. వైసీపీలో రౌడీల బాషా అలాగే ఉంటుందని విమర్శించారు. జగన్ 2.0 కాదు 4.0 చూపించుకున్నా తాము భయపడేది లేదని హెచ్చరించారు. తిరువూరులో టీడీపీ శ్రేణుల ధాటికి వైసీపీ అల్లరిమూకలు పారిపోయారని విమర్శించారు. తిరువూరులో బుధవారం టీడీపీ మినీ మహానాడు జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ చిన్ని పాల్గొన్నారు. ఎంపీ చిన్ని సమక్షంలో విసన్నపేటకు చెందిన పలువురు మహిళలు టీడీపీలో చేరారు. ఈ నెల 27వ తేదీన కడప గడపలో జరిగే టీడీపీ మహానాడును జయప్రదం చేయాలని కోరారు. మహానాడుకు టీడీపీ కార్యకర్తలు భారీగా తరలి రావాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు.

# తెనాలి శిల్పశాలలో వినూత్నరీతిలో సైనికులకు వందనం



తెనాలి (చైతన్యరథం): వినూత్న విగ్రహాల తయారీలో తెనాలిలోని సూర్య శిల్పశాల శిల్పులది అందెవేసిన చేయి అమరావతి పున:నిర్మాణ సభ సమయంలోనూ ఆటో మొబైల్ వేస్ట్ తో వివిధ విగ్రహాలు, అమరావతి నేమ్ బోర్డు రూపొందించి ప్రదర్శనకు ఉంచి పలువురు ప్రసంశలు పొందారు. మోడీ, ఎన్టీఆర్ భారీ విగ్రహాలను రూపొందించారు. అయితే ఆపరేషన్ సింధూర్ నేపధ్యంలో తమవంతుగా సైనికులు ఏదైనా చేయాలని ఆలోచించారు. ఇంకేముంది తమ చేతి పనితనాన్ని ఉపయోగించి భారత దేశ పటం, అదే విధంగా సైనికుడి వినూత్న విగ్రహాలను తయారు చేశారు. ఆటో మొబైల్ ఇండ్రస్ట్రిలో లభించే వేస్ట్ బోల్టులు, నట్టులు ఉపయోగించి సైనికుడి విగ్రహాన్ని రూపొందించారు. చేతిలో తుపాకితో ఉన్న విగ్రహం ఆకట్టుకుంటుంది. అదే సమయంలో దేశ చిత్ర పటాన్ని కూడా అదే నట్టులు, బోల్టులు ఉపయోగించి తయారు చేశారు. ఈ రెండు విగ్రహాలను తమ సూర్య శిల్పశాలలో ప్రదర్శనకు ఉంచారు. వీటిని మంత్రి నాదెండ్ల మనోహర్ తిలకించి శిల్పులను ప్రశంసించారు. తెనాలి ప్రతిభను ప్రపంచానికి చాటుతున్న శిల్పులను ప్రత్యేకంగా సత్కరించారు. గతంలోనే ఎన్నో వినూత్న విగ్రహాలను రూపొందించి తెనాలి పేరు ప్రఖ్యాతలు ఇనుమడింపచేశారని కొనియాడారు. ఉగ్రదాడిలో పలువురు చనిపోవడం ఆ తర్వాత ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో తమకు తోచిన విధంగా సైనికులకు సెల్యూట్ చెప్పాలన్న ఉద్దేశంతో ఈ విగ్రహాలను తయారు చేసినట్లు శిల్పి వెంకటేశ్వరావు తెలిపారు. వీటితో పాటు రూపొందించిన భరత మాత విగ్రహం, మూడు సింహాల విగ్రహం కూడా పలువురు ప్రశంసలు అందుకుంటున్నాయి.


# కోటి మంది సభ్యత్వాలు ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ టీడీపీ




నరసరావుపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా నరసరావుపేటలో టీడీపీ మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించింది. పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోటి మంది సభ్యత్వాలు ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ టీడీపీ అని తెలిపారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమంపై బాధ్యత తీసుకుంటుందని, ఏ కార్యకర్త ఆపదలో ఉన్నా ఆదుకుంటుందన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడును అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని, కార్యకర్తలు, నేతలకు పార్టీ ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు.

# నేడు, రేపు ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

అమరావతి (చైతన్యరథం): నైరుతి రుతుపవనాలు మే 23 లేదా 24 నాటికి కేరళలోకి ప్రవేశించడానికి అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 26 నాటికి రాయలసీమ మీదుగా ఆంధ్రాలోకి ప్రవేశిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇకపోతే వచ్చే 2, 3 రాష్టంలో పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఉత్తర కర్ణాటక-గోవా తీరాల నుండి కోస్తాంధ్ర వరకు సముద్ర మట్టానికి 3.1కి.మీ ఎత్తు వరకు ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజులు మేఘావృతమైన వాతావరణంతో పాటు చెదురుమదురుగా భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం(22-05-25) రాష్ట్రంలో అక్కడక్కడ భారీవర్షాలు, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్రవారం(23-05-25) అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తారు నుంచి భారీ వర్షాలు,శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. బుధవారం రాత్రి 7 గంటల నాటికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 52మిమీ, అనంతపురం జిల్లా చిన్నమూష్టురులో 51.5మిమీ, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 50మిమీ, గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 48మిమీ, కృష్ణా జిల్లా గిలకలడిందిలో 47మిమీ, 43 ప్రాంతాల్లో 30మిమీ కు పైగా వర్షపాతం రికార్డైందన్నారు.



# తెలుగువారిని కాలర్ ఎగరేసుకునేలా చేసిందే టీడీపీ

- పల్నాడు జిల్లా తెలుగుదేశం మహానాడు హాజరైన మంత్రి గొట్టిపాటి, చీఫ్ విప్ జీవీ, ఎంపీ లావు




నరసరావుపేట (చైతన్యరథం): దశాబ్దాల వెనకబాటు, అవకాశాల లేమికి చెల్లుచీటి రాస్తూ తెలుగువారిని గర్వంగా కాలర్ ఎగరేసు కునేలా చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థాపించింది మొదలు అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలు సాధన కోసం బాటలు వేస్తూ, సామాజికన్యాయ నినాదంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థికప్రగతి సాధించేలా రాష్ట్రంలో ఉన్నత పదవులు, బాధ్యతలు అప్పగిస్తున్న పార్టీ కూడా తెలుగుదేశం ఒక్కటే అన్నారాయన. గత ప్రభుత్వంలో ఉన్న వైకాపా ఊరికో దోపిడీదారుని తయారు చేస్తే పార్టీ కోసం, సమాజం కోసం ఎకరాలు, ఆస్తులు అమ్ముకున్న కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు.

నరసరావుపేట భువనచంద్ర టౌన్ హాలులో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మహానాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయ లు, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రజల కోసం చేసే కృషే తెలుగుదేశం పార్టీ గుర్తింపు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో "సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు"అనే సిద్ధాంతంతో పార్టీ ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు, తప్పుడు కేసులతో వేధింపులు జరిగినా, కార్యకర్తల త్యాగం, పోరాటంతో 94% కూటమి ఎమ్మెల్యేలను గెలిపించి అధికారంలోకి తెచ్చామని, పల్నాడు జిల్లాలో ఏడు స్థానాల్లో భారీ మెజార్టీతో విజయం సాధించామని గర్వంగా చెప్పారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల రుణ భారం మిగిల్చినా, చంద్రబాబు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కి పెంచడం, విభిన్న ప్రతిభావంతులకు రూ.6,000 పింఛన్, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని, చంద్రబాబు లక్ష్యం ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమని, 2047 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.58.14 లక్షలకు చేర్చే దిశగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటుందని, వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదని, జగన్ ఎప్పటికీ తిరిగి ముఖ్యమంత్రి కాలేరని ఉద్ఘాటించారు.

# ఏపీ పారిశ్రామిక రంగాన్ని అగ్రగామి చేస్తాం

- ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్‌ను బుధవారం ఛైర్మన్ దేగల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి భారత్‌తో ఆయన పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో పారిశ్రామికరంగ, ఏపీఐడీసి పరిస్థితి గురించి మాట్లాడుకున్నారు. పోయిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో పారిశ్రామిక రంగం కుదేలై అయిపోయిందని, కార్పొరేషన్లు నీరుగారిపోయాయని అన్నారు. అప్పటి అధికార వైసీపీ నేతల దందాలు, దౌర్జన్యాలు,

దోపిడీకి భయపడి అనేక కంపెనీలు రాష్ట్రం నుంచి పారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైపోయిన కార్పొరేషన్ ను తిరిగి గాడిలో పెట్టేందుకు తగిన కృషి చేయాలని మంత్రిని కోరినట్లు ఛైర్మన్ దేగల ప్రభాకర్ ఈ సందర్భంగా చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌ని తయారు చేసే విధంగా కృషి చేస్తామని, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రభాకర్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రతి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు తగిన ప్రణాళికను సిద్ధం రూపొందిస్తున్నట్లు దేగల ప్రభాకర్ చెప్పారు.

# నెల్లూరు జిల్లా మహానాడుకు భారీ సన్నాహాలు

**పరిశీలించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

నెల్లూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహానాడు కార్యక్రమాన్ని నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్



సెంటర్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాటు చేయాల్సిన వసతులపై సమీక్షించారు. సదుపాయాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే జిల్లా మహానాడులో తీర్మానించాల్సిన అంశాలపై కూడా చర్చించారు.

# నిత్యజీవనంలో యోగా భాగంకావాలి

**ఒంగోలులో అంతర్జాతీయ యోగా దినోత్సవం, సన్నాహక కార్యక్రమంలో డాక్టర్ నూకసాని వెల్లడి**

ఒంగోలు, (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా బుధవారం ఉదయం ఒంగోలు నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో మెగా యోగా సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఆంధ్రప్రదేశ్ పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, "యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానికే చెందుతుందన్నారు. మన ప్రాచీన సంస్కృతిలో యోగా ఒక



అవిభాజ్య భాగమని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో దీనిని అనుసరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాచుర్యం పొందాలన్న లక్ష్యంతో పదేళ్ల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఆనాటి నుండి ప్రపంచంలోని అనేక దేశాలు జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతిరోజూ యోగా చేసుకుంటూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డాక్టర్ బాలాజీ సూచించారు. యోగా వల్ల శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని, అందరూ దీనిని నిత్యజీవితంలో పాటించాలని పిలుపునిచ్చారు.



# కోలాహలంగా మినీ మహానాడు

**- భారీగా పాల్గొన్న ఎర్రగొండపాలెం టీడీపీ శ్రేణులు**

యర్రగొండపాలెం, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ టీడీపీ శ్రేణుల కోలాహలంలో మినీ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ సెంటర్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం ర్యాలీగా టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకొని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో మహానాడు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం నియోజకవర్గ తీర్మానాలను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు.






మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి



టీడీపీ జీడీ నెల్లూరు నియోజకవర్గ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే థామస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు



# కార్యకర్తలే కొండంత బలం



పుట్టపర్తి, చైతన్యరథం): విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ నందమూరి స్వర్గీయ తారకరామారావు పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే ఆ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దిశగా పాలన సాగిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,టిడిపి ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు టీడీపీ కార్యకర్తలకు కొండంత పార్టీ బలం, వారికి పూర్తి భరోసా, నమ్మకాన్ని కలిగించే కార్యక్రమం అన్నారు. పుట్టపర్తిలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పుట్టపర్తి నియోజకవర్గ మినీ మహానాడు లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. పుట్టపర్తి మినీ మహానాడు ఎంతో అట్టహాసంగా అంగరంగ వైభవంగా సాగింది. తొలుత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళలర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధే తన అజెండా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గంలోని 193

## అట్టహాసంగా పుట్టపర్తి మహానాడు

చెరువులు రెండు రిజర్వాయర్లకు కృష్ణా జలాలను తీసుకొచ్చి పుట్టపర్తి ప్రాంతాన్ని ఉద్యాన హబ్‌గా మారుస్తామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకురావడానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిపారు. పరిశ్రమలు వస్తే ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం



పార్టీ లక్ష్యం అన్నారు. దేశంలోనే కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్ అని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఐదేళ్లపాటు ఇబ్బందులకు గురి చేశాడని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో నాతో సహా నియోజకవర్గంలో చాలామంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసారని మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కోటికి పైగా సభ్యత్వాలతో టీడీపీ పటిష్టంగా ఉందని, పుట్టపర్తి నియోజకవర్గంలో 60 వేల మందికి పైగా సభ్యత్వం తీసుకున్నారని పేర్కొన్నారు. అనంతరంశంకర్ , విజయకుమార్,వలిపి శ్రీనివాసులు , రామకృష్ణ , మల్లి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పిట్ట ఓబుల్ రెడ్డి ,శాలెక్క గారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ నాయక్,మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డి,జోనల్ ఫైవ్ ఇంచార్జ్ ఎల్ఐసి నర్సింలు, ,సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ గంగన్న , బెస్త చలపతి,యువ నాయకులు రామ్ లక్ష్మణ్,జిల్లా పార్టీ నాయకులు ఆరు మండలాల%ఎ%పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, తెలుగు రైతు నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ బూత్ ఇన్చార్జులు ఐటిడిపీ తెలుగు యువత నాయకులు మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కడప మినీ మహానాడు విజయవంతం

### పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, పరిశీలకుడు కుసుమకుమార్

కడప, (చైతన్యరథం): నగరంలోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం విజయవంతమయ్యింది. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, పార్టీ అబ్జర్వర్ కుసుమ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్, దుర్గ ప్రసాద్ తదితర నేతలు పాల్గొన్నారు. బూత్ ఇంచార్జులు, కార్యదర్శులు, యువనేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన ఈ సమావేశంలో కడప అభివృద్ధిపై భారీ ఎత్తున జరగనున్న మహానాడు ఏర్పాట్లపై చర్చించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని అగ్రనేతలు పిలుపునిచ్చారు. కడపలో బుగ్గవంక పునరుద్ధరణ, పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ఈ సందర్భంగా వివరించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సమయంలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని స్మరిస్తూ, ఘన నివాళులు అర్పించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరుగనున్న మహానాడు కోసం నియోజకవర్గం నుంచి బలమైన ప్రాతినిధ్యం ఉండాలని నేతలు సూచించారు.



## వైసీపీ ఓటమి పాలైనా

# అధికారులకు జగన్నామస్మరణే

### జడ్పీ చైర్మన్ చాంబర్‌లో ఇప్పటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఫొటో ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యేలు

అనంతపురము, (చైతన్యరథం): బిడ్డ చచ్చినా పురిటికంపు పోలేదన్న చందంగా వైసీపీ ఘోర ఓటమి చవిచూసినా కొందరు అధికారులకు జగన్నామస్మరణ జాడ్యం పోలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పీ చైర్మన్ చాంబార్‌లో ఇప్పటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫొటో ఉండడంతో కళ్ళారా చూసిన ఎమ్మెల్యేలకు చిర్రెత్తుకొచ్చింది. దీనిని పట్టించుకోని జడ్పీ సీఈఓపై ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుబాటి వెంకట ప్రసాద్, ఎమ్ఎస్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు చెప్పే వరకు కూడా జగన్ ఫొటో మార్చని జడ్పీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో కళ్ళు తెరిచిన అధికారులు అప్రమత్తమయ్యారు. పట్టువదలని ఎమ్మెల్యేలు అప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటో తెప్పించి దగ్గరుండి పెట్టించారు.





# మహానాడు ప్రాంగణం పరిశీలన

### సన్నాహాలను సమీక్షించిన టీడీపీ ప్రతినిధులు

కడప, (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మహానాడు ప్రాంగణాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఉన్నారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి , మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, నాయకులు అమీర్ బాబు, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ రామకోటి రెడ్డి, చింతకుంట కుతుబుద్దీన్ , కౌన్సిలర్లు కమాల్ బాషా, పోసా భాస్కర్, పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కడపలో టీడీపీ మినీమహానాడు సందర్భంగా అమరజవాన్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తదితరులు




# అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ

### అంబరాన్నంటిన పెనుకొండ మహానాడు సంబరాలు, కీలక అంశాలపై తీర్మానాలు, స్కాంరెడ్డి పని ఐపోయింది, ఐదేళ్ళలో వైసీపీ చేయని అభివృద్ధి పది నెలల్లో చేసి చూపించాం

### అమృత్ పథకం ద్వారా పెనుకొండ మున్సిపాలిటీ లో 100 కోట్లతో ఇంటింటికీ తాగునీరు మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మినీ మహానాడుల్లో భాగంగా బుధవారం పెనుకొండలో రాష్ట్రబీసీ సంక్షేమం, చేనేత జౌళిశాఖా మంత్రి సవిత ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా, హిందుపురం ఎంపీ బీకే పార్ధసారథి,పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా తెదేపా శ్రేణులను ఉత్సాహ పరుస్తూ తేదేపా కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులుఅర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు వీర జవాన్ మురళీనాయక్‌కు నివాళి అర్పించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడూతు వైసీపీ హయంలోదోచుకో, దాచుకో, పంచుకో అనే సంస్కృతికి తెర లేపారని, ప్రజలు ఎమైపోతే ఏంటి మనం బాగుండాలనే ధోరణి అవలంభించారన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వైసీపీ ఐదేళ్ళలో చేయలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం కేవలం పది నెలల్లో పూర్తి చేసిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లపెనుకొండ పరిస్థితి అస్తవ్యస్థం అయ్యిందన్నారు. ఎన్నో పరిశ్రమలు వెళ్ళిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వలస పక్షులు ఇక్కడకు రావడం, దొరికింది దోచుకోవడం తరువాత పారిపోవడం జరిగేదని, వైసీపీ మంత్రిగా ఉన్న కూడా పెనుకోండలో అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు,తాను మంత్రిగ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి పెనుకోండ నియోజకవర్గం వ్యాప్తంగా నూతన రోడ్లు, డ్రయినేజీలు, సీసీ రోడ్లు, బోర్లు వేయించామని, అమృత్ పథకం ద్వారా పెనుకొండ మున్సిపాలిటీ లో 100 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. అభివృద్ధితో పాటు పిల్లల చదువులు ముఖ్యమని బీసీ హస్టళ్లను పునః ప్రారంభించామని, మొన్న వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో ఎంజేపి పాఠశాలలు మొదటి స్థానంలో నిలిచాయంటే అది అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అన్నారు, మాజీ సీఎం జగన్ పరదాలకే పరిమితమయ్యాడన్నారు. పచ్చని చెట్లు నరికేయించాడన్నారు. నిరుద్యోగ యువతకు భవిత లేకుండా చేశాడని ఆవేదన వ్యక్తం చేసారు, కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ ఫైల్ మీద సంతకం చేసిన ఘనత చంద్రబాబుది అన్నారు, తనకి పెనుకొండ ఓ కన్ను, రాష్ట్రం ఓ కన్ను అని, తేదేపా కోసం కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానన్నారు. అందులో భాగంగానె సోమందేపల్లికి చెందిన నిమ్మకాయల రామాంజి అనారోగ్యంతో మరణించాడని, అతను గతంలో తెదెపా హయంలో చేసిన పనుల బిల్లులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని, ఆ బిల్లును కూటమి ప్రభుత్వం ఇచ్చిందని, వివరించారు. నిమ్మకాయల రామాంజి కుటుంబానికి 5 లక్షల 50 వేలు నగదు అందించామన్నారు. తెదేపా కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ తను అండగా ఉంటానని, వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో తన మీద తో పాటు ఎంతో మంది తేదేపా నాయకులూ,కార్యకర్తల పై తప్పుడు కేసులు పెట్టారని, వీటికి భయపడకుండా నా వెంట నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తకు తల వంచి ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు, అనంతరం మిని మహనాడుకు వచ్చిన తేదేపా శ్రేణులకు మంత్రి సవిత గిఫ్ట బాక్సులు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గము నుండి సీనియర్ నాయకులు వేలాదిమంది కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# జూన్ 3 నుంచి అయోధ్యలో రామ్ దర్బార్ 'ప్రాణప్రతిష్ఠ'

## - ఆధ్యాత్మిక పెద్దలకే ఆహ్వానం




ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరం నిర్మాణం జూన్ 5 నాటికి ముగుస్తుందని శ్రీ రామ్ జన్మభూమి నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు ఆలయంలో రామ్ దర్బార్ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ 5న జరిగే ఈ ప్రతిష్ఠాపన మహోత్సవానికి వివిధ విశ్వాసాలకు చెందిన ఆధ్యాత్మిక పెద్దలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రముఖ వార్తా సంస్థ 'పీటీఐ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ఈ వేడుకకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వీఐపీలను ఆహ్వానించడంలేదని తెలిపారు. దాదాపు ఐదు వందల ఏళ్ల పోరాటం తర్వాత ఈ క్షణం ఆసన్నమైందన్న నృపేంద్ర మిశ్రా రామాలయం నిర్మాణం వెనుక ఎలాంటి రాజకీయ లక్ష్యాలు లేవన్నారు. జూన్ 5 వేడుక అనంతరం వారం రోజుల్లో అయోధ్యలోని రామాలయంలోని కొత్త భాగాన్ని ప్రజల కోసం తెరవనున్నట్లు తెలిపారు. అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని గతేడాది జనవరి 22న కన్నుల పండువగా నిర్వహించిన విషయం తెలిసిందే. మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ప్రాణప్రతిష్ఠ వేడుక నిర్వహించారు. దేశ విదేశాల నుంచి దాదాపు 7,000 మందికి పైగా ప్రముఖులు ఆ మహత్తర ఘట్టాన్ని వీక్షించారు. అనంతరం అయోధ్య మందిరంలో రాముడిని దర్శించుకొనేందుకు ప్రపంచ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు.

# ఐక్యంగా ఉండాల్సిన వేళ ఐచ్ఛికాలా !

## అశోక వర్సిటీ ప్రొఫెసర్‌కు కోర్టు మందలింపు - ఆయన తరుపున లాయర్‌కూ క్లాస్



హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్‌కు కోర్టు బెయిల్ మజూరు చేసింది. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టును ఉద్దేశిస్తూ న్యాయస్థానం మందలించింది. పబ్లిసిటీ పొందేందుకు ఇలాంటి చర్యలు ఎందుకంటూ ప్రశ్నించింది. తనకు బెయిల్ మంజూరుచేసి విచారణ నిలిపివేయాలని ఇటీవల అలీఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా అలీఖాన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ ఆ పోస్టులో నేరపూరిత ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఏమున్నాయ్ అని వాదించారు.

ఆయన వాదనపై స్పందిస్తూ జస్టిస్ కాంత్ మాట్లాడారు. "అసలు ఏం జరుగుతోందో మీరు తెలుసుకోండి. భావ వ్యక్తీకరణ చేసే హక్కు ఉంటుంది. కానీ, ఆ విషయం గురించి మాట్లాడే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అందరూ హక్కుల గురించి మాట్లాడుతున్నారు. కానీ, బాధ్యతలు గురించి ప్రస్తావించడం లేదు. భావ వ్యక్తీకరణ చేసే హక్కు కచ్చితంగా ఉంటుంది. కానీ, వీటన్నింటి గురించి మాట్లాడే సమయం ఇదేనా..? కొందరు రాక్షసులు వచ్చి భారత్‌పై దాడి చేశారు. ఇప్పుడు మనమంతా ఐక్యంగా ఉండాలి. ఇలాంటి సమయంలో పబ్లిసిటీ పొందేందుకు ప్రయత్నాలు ఎందుకు..? "అని మందలించారు.

కాగా.. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారన్న కారణంతో హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌కు ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. రాజనీతి శాస్త్ర విభాగంలో అలీఖాన్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి మీడియా సమావేశాల్లో వివరించిన కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను ఆయన తప్పు పట్టారు. "ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్న వారు క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవాలను మాత్రమే వివరించాలి. లేకపోతే అది వంచనే అవుతుంది" అని పోస్టులో విమర్శించారు.

# సమాచార వ్యవస్థల కదలికలపై నిఘా

## జోరుగా ఉగ్రవాదుల స్లీపర్ సెల్స్ వివరాల సేకరణ



ఆపరేషన్ సిందూర్ మొదలైన నాటి నుంచి జమ్మూకశ్మీర్ సహా సరిహద్దు రాష్ట్రాల నుంచి పాకిస్తాన్‌కు వెళ్లిన కమ్యూనికేషన్లపై కేంద్ర నిఘా సంస్థలు దృష్టిపెట్టాయి. దీనిలో భాగంగా అనుమానాస్పదంగా అనిపించిన ఫోన్ సంభాషణలు, చాటింగ్‌లు ఈమెయిల్స్, మెసేజ్ వివరాలను సేకరించడం మొదలు పెట్టాయి. భారత్‌లోనే ఉంటూ ఉగ్రవాదులకు సహకరిస్తున్న స్లీపర్ సెల్స్ వంటి వారి వివరాలు సేకరించడమే దీని లక్ష్యం.

ఈ క్రమంలో భాగంగా ఈమెయిల్, టెలిఫోన్ కాల్స్, మెసేజ్‌లు చాటింగ్‌లు, ఎన్క్రిప్టెడ్, పాపులర్ సోషల్ మీడియా యాప్ ద్వారా జరిగిన కమ్యూనికేషన్ల వాల్యూమ్‌ల ఆధారంగా సేకరిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ 9 ఉగ్ర స్థావరాల ధ్వంసం తర్వాత భారత్లోని ఉగ్ర సానుభూతిపరులు వారి హ్యాండిల్లను, ఐఎస్ఐ ఆపరేటివ్‌లతో ఏమైనా కనెక్ట్ అయ్యారేమో గుర్తించేందుకు ఈ చర్యలు చేపట్టారు.

"ఉగ్ర సంస్థ లేదా దాని హ్యాండిల్లతో ఎవరైనా టచ్లో ఉన్నారేమో గుర్తించడమే ఈ చర్యల వెనక లక్ష్యం. మే నెల తర్వాత వీరి కదలికలు అనుమానంగా ఉంటే అరెస్టు చేసి ప్రశ్నిస్తాము" అని ఓ సీనియర్ భద్రతాధికారి ఓ ఆంగ్ల పత్రికకు వెల్లడించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల్లోని వారు దళాల కదలికలు, ఆయుధాల వివరాలు వంటివి ఏమైనా పాక్‌కు లీక్ చేశారా అనే అంశంపై దృష్టిపెట్టినట్లు వెల్లడించారు. దీంతోపాటు ఇప్పటి వరకు భద్రతా ఏజెన్సీ దృష్టిలో పడకుండా ఉన్న ఓవర్ గ్రౌండ్ వర్కర్ల నెట్ వర్క్‌ను గుర్తించేందుకు కూడా ఈ చర్య ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పాకిస్థాన్తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్కుపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు.

రెండు వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 12 మందిని అరెస్టు చేశారు. పంజాబ్లో ఆరుగురు, హరియాణాలో ఐదుగురు, ఉత్తరప్రదేశ్లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘా వర్గాలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు.

# నిందించేదీ వాళ్ళే నీరుగార్చేదీ వాళ్ళే

## సెలవుల్లో పనిచేయమన్న లాయర్ల తీరుపై సీజేఐ గవాయ్ అసహనం



కోర్టుల్లో కేసులు పేరుకుపోతున్న అంశంపై భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లాయర్లు సెలవు దినాల్లో పని చేయడానికి ఇష్టపడటం లేదన్నారు. వేసవి సెలవుల అనంతరం తన కేసును విచారించాలని ఓ న్యాయవాది కోరారు. సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనానికి ఆ అభ్యర్థన ఆగ్రహం తెప్పించింది. "న్యాయమూర్తులు సెలవుల్లో పనిచేస్తున్నారు. అయినా సరే పెండింగ్ కేసుల విషయంలో మమ్మల్ని నిందిస్తున్నారు. కానీ, సెలవుల్లో పనిచేయడానికి ఇష్టపడనిది న్యాయవాదులే" అని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో పనిచేసే ధర్మాసనాలకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు నోటిఫికేషన్ కూడా ఇచ్చింది.

భారత 52వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గతవారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. 2019 మే 24న ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఆరేళ్లలో సుమారు 700 ధర్మాసనా ల్లో భాగస్వామిగా ఉన్నారు. 370 అధికరణం రద్దు, ఎన్నికల బాండ్ల రద్దు, పెద్దనోట్ల రద్దు, ఎస్సీల వర్గీకరణ వంటి అనేక సంచలనాత్మక కేసులలో తీర్పులు వెలువరించారు. సీజేఐగా ఆయన ఈ ఏడాది నవంబరు 23వ తేదీవరకూ కొనసాగుతారు.

# ఆకాశంలో డ్రోన్లను పోలిన లోహవిహంగాలు

## కోలకతాలో కలకలం.. కలవరపడుతున్న నిఘా యంత్రాంగం



పశ్చిమబెంగాల్లోని కోల్‌కతా నగరంలో ఇటీవల రాత్రి వేళల్లో ఆకాశంలో డ్రోన్లను పోలిన వస్తువులు కనిపిస్తుండటం కలకలం రేపింది. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో నగర పోలీసులు ఈ ఘటనపై అప్రమత్తమయ్యారు. గూఢచర్యంతోపాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నగరంలోని హేస్టింగ్స్ ప్రాంతం, విద్యాసాగర్ సేతు తదితర ప్రాంతాల్లో దాదాపు 10 డ్రోన్ల లాంటి వస్తువులు ఆకాశంలో ఎగురుతూ కనిపించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై నివేదిక అందిందని, దర్యాప్తు కొనసాగుతోందని రక్షణ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఈ అంశంపై కేంద్రం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుంచి నివేదిక కోరినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ డ్రోన్లను పోలిన వస్తువుల కదలికలను హేస్టింగ్ పోలీసు స్టేషన్ పోలీసులు మొదట గుర్తించారు. వీటికి డ్రోన్లతో పోలికలు ఉన్నట్లు వారు చెబుతున్నారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మహేస్తల వైపు నుంచి ఇవి వచ్చాయని తెలిపారు. ప్రత్యేక టాస్క్ ఫోర్స్, కోల్‌కతా డిటెక్టివ్ విభాగాలు దీనిపై దర్యాప్తు ప్రారంభించాయని వెల్లడించారు. ఈ డ్రోన్లు ఎవరికి సంబంధించినవి? వీటితో ఎవరైనా గూఢచర్యానికి పాల్పడుతున్నారా? అనే విషయాలు దర్యాప్తులో తేలుతాయని అధికారులు తెలిపారు.

# అమెరికా అధ్యక్షుడి కీలక ప్రకటన

**- ఇంతకీ గోల్డెన్ డోమ్ అంటే..**




వాషింగ్టన్: అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల హామీలను అమలు పరిచే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో దేశ క్షిపణి రక్షణ వ్యవస్థ ఏర్పాటుపై ఆయన మంగళవారం కీలక ప్రకటన చేశారు. 'గోల్డెన్ డోమ్' పేరిట రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకు రూ.175 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుందని తెలిపారు. ఈ అధునాతన మిసైల్ రక్షణ వ్యవస్థ తయారు చేయడానికి మూడేళ్ల సమయం పడుతుందని దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివరించారు. జనవరిలో తాను అధికారం చేపట్టిన కొద్ది రోజులకే.. ఈ భవిష్యత్ రక్షణ వ్యవస్థ నిర్మాణాన్ని తన బృందం అధికారికంగా ఖరారు చేసిందన్నారు. భవిష్యతులో అమెరికాపై జరిగే వైమానిక దాడుల ముప్పును ఎదుర్కొనడమే లక్ష్యంగా ఈ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పుకొచ్చారు. దేశానికి అత్యాధునిక రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేస్తానని ఎన్నిక ప్రచారంలో తాను ఇచ్చిన హామీని ఈ విధంగా నిలబెట్టుకుంటున్నందుకు సంతోషంగా ఉందని దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

**ఇంతకీ గోల్డెన్ డోమ్ సిస్టమ్ అంటే..**

ఏ దేశమైనా యూఎస్‌పై భూ ఉపరితలం నుంచి ఆకాశం ద్వారా క్షిపణి దాడులు చేసే అవకాశం ఉంది. అలాంటి క్షిపణులను కనుగొనడం, వాటిని ట్రాక్ చేయడంతోపాటు వాటిని కూల్చివేయడం ఈ గోల్డెన్ డోమ్ లక్ష్యం. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. అలాంటి క్షిపణులను ఈ రక్షణ వ్యవస్థ ఆకాశంలోనే కూల్చివేయనుంది. ఈ వ్యవస్థ అమెరికా విజయానికి .. అలాగే దేశ మనుగడకు అత్యంత కీలమైంది. ప్రపంచంలోని అన్ని వైపుల నుంచే కాదు.. అంతరిక్షం నుంచి సైతం ప్రయోగించినా.. వాటిని నిలుపుదల చేసే శక్తి ఈ గ్లోబెల్ డోమ్‌కు ఉందనుంది. అలాగే ఈ గోల్డెన్ డోమ్ మరింత విస్తృతమైన లక్ష్యాలను కలిగి ఉంది. ఇది భూమి, సముద్రంతోపాటు అంతరిక్షంలో భవిష్యత్ తరం తాలుకా సాంకేతికతలను అమలు చేస్తుంది. వీటిలో అంతరిక్ష ఆధారిత సెన్సార్లతోపాటు ఇంటర్‌సెప్టర్లు అమర్చి ఉండనున్నాయి. ఇక పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సెత్ మాట్లాడు తూ గోల్డెన్ డోమ్ డిజైన్ ఇప్పటికే ఉన్న భూ– ఆధారిత రక్షణ సామర్థ్యాలతో అనుసంధా నించబడుతుందన్నారు. క్రూయిజ్, బాలిస్టిక్, హైపర్‌సోనిక్ క్షిపణులు, డ్రోన్ దాడులతో పాటు అణుదాడుల నుంచి మాతృభూ మిని రక్షించడమే లక్ష్యంగా ఈ డోమ్ వ్యవస్థను తాము పెట్టుకున్నట్లు తెలిపారు.

**ఎంత ఖర్చు అవుతుంది..ఎవరు నాయకత్వం వహిస్తారంటే..**

అయితే ట్రంప్ ఇప్పటివరకూ ఈ ప్రణాళిక కోసం 25 బిలియన్ డాలర్ల మేరకు ప్రారంభ నిధులు ప్రకటించారు. ఈ వ్యవస్థ తయారీకి మొత్తం రూ.175 బిలియన్ డాలర్లు ఖర్చుకానుంది. ఈ వ్యవస్థ పూర్తి కావడానికి దాదాపు మూడేళ్ల సమయం పడుతోంది. అంటే అమెరికా దేశాధ్యక్షుడిగా ట్రంప్ పదవి ముగిసే సమయానికి ఈ వ్యవస్థ అందుబాటులోకి రానున్న దన్నది సుస్పష్టం. ఈ ప్రాజెక్ట్‌కు యూఎస్ స్పేస్ ఫోర్స్ జనరల్ మైఖేల్ గులిటెన్ నాయకత్వం వహిస్తారని ట్రంప్ వెల్లడించారు. 2021లో ఆయన స్పేస్ ఫోర్స్‌లో ప్రవేశించారని.. అంతకు ముందు ఆయన దాదాపు 30 ఏళ్ల పాటు ఎయిర్ ఫోర్స్‌లో పని చేశారని ట్రంప్ వివరిం చారు. ఈ వ్యవస్థ వల్ల అన్ని రకాల క్షిపణులతోపాటు డ్రోను దాడుల నుంచి యూఎస్ రక్షణ పొందుతుందన్నారు. అయితే తమకు సైతం ఈ వ్యవస్థ ద్వారా రక్షణ కల్పించాలని కెనడా కోరిందని ఈ సందర్భగా డొనాల్డ్ ట్రంప్ గుర్తు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటికే ఐరన్ డోమ్ పేరిట రక్షణ వ్యవస్థను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అదే తరహాలో అమెరికా గోల్డెన్ డోమ్ పేరుతో రక్షణ వ్యవస్థను తయారు చేసేందుకు సమాయత్తమ వుతోంది. మరోవైపు అమెరికా రూపొందిస్తున్న ఈ గోల్డెన్ డోమ్ వ్యవస్థను రష్యా, చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం విదితమే.

**ఆఫ్ఘన్ వరకూ చైనా-పాక్ ఎకనామిక్ కారిడార్..**

# మూడుదేశాల నిర్ణయంపై భారత్ అభ్యంతరం



బీజింగ్: చైనా–పాక్ ఎకనామిక్ కారిడార్‌పై భారత్ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ చైనా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. బీజింగ్‌లో బుధవా రం ఈ మూడు దేశాల మధ్య జరిగిన అనధికార త్రైపాక్షిక సమావేశంలో సీపీఈసీను ఆఫ్ఘనిస్థాన్ వరకూ విస్తరించేందుకు అంగీకారం కుదిరిందని 'రాయిటర్స్' వార్తా సంస్థ తెలిపింది. పాకిస్థాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, ఆఫ్ఘనిస్థాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీలు ఈ త్రైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. తమతమ దేశాల్లో వాణిజ్యం, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, దౌత్యపరమైన చర్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. మూడు దేశాల మధ్య అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామనే సంకేతాలిస్తూ బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ) విషయంలో లోతైన సహకారానికి సమావేశంలో నిర్ణయించారని, చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్‌ను ఆఫ్ఘన్ వరకూ విస్తరించేందుకు అంగీకారం తెలిపారని రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. సమావేశానంతరం ఇషాక్ దార్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలు పంచుకుంటూ, ప్రాంతీయ శాంతి, సుస్థిరత, అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని పాకిస్థాన్, చైనా, ఆఫ్ఘనిస్థాన్ నిర్ణయించినట్టు చెప్పారు. భారత్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో తొలిసారి ఉన్నతస్థాయి సమావేశం కోసం ఇషాక్ దార్ మూడు రోజులు బీజింగ్‌లో పర్యటిస్తున్నారు. మూడు దేశాలకు వీలున్న ఒక తేదీని ఎంచుకుని త్వరలో కాబూల్‌లో 6వ త్రైపాక్షిక విదేశాంగ మంత్రుల సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

**సీపీఈసీపై భారత్ అభ్యంతరం**

కాగా, చైనా, పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ)ని మూడో దేశానికి విస్తరించడంపై భారత్ తన అభ్యంతరం తెలిపింది. ఈ ప్రాజెక్టులో మూడో దేశం పాలుపంచుకుంటే అది జమ్మూకశ్మీర్‌లోని భారత భూభాగాన్ని ఉల్లంఘించడమే అవుతుందని విదేశాంగ శాఖ గత ఏడాది స్పష్టం చేసింది. చట్ట విరుద్ధ చర్యలకు దిగుతున్నారని, ఇది అంగీకారయోగ్యం కాదని తెలిపింది. సీపీఈసీ ప్రాజెక్ట్ పీవోకే మీదుగా వెళ్తున్న క్రమంలో భారత్ ఈ అభ్యంతరాలు తెలుపుతోంది.

# పాక్ ఆర్మీ చీఫ్‌కు ఫీల్డ్ మార్షల్‌గా ప్రమోషన్

**- దేశంలోనే అత్యున్నత మిలటరీ ర్యాంక్**

ఇస్లామాబాద్: భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో షెహబాజ్ షరీఫ్ సారథ్యం లోని పాక్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్‌ను ఫీల్డ్ మార్షల్‌గా ప్రమోట్ చేసింది. ఫీల్డ్ మార్షల్ టైటిల్ అనేది పాకిస్థాన్‌లోని అత్యున్నత మిలటరీ ర్యాంకు. ఈ గౌరవాన్ని అందుకున్న రెండో వ్యక్తి ఆసిమ్ మునీర్ కావడం విశేషం. ఆయనకు ముందు మాజీ మిలటరీ రూలర్ ఫీల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ ఈ గౌరవం అందుకున్నారు. ఆసిమ్ మునీర్‌ను ఫీల్డ్ మార్షల్‌గా ప్రమోట్ చేయాలనే నిర్ణయానికి పాకిస్థాన్ ఫెడరల్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2022 నవంబర్‌లో పాకిస్థాన్ ఆర్మీ పగ్గాలు చేపట్టారు. ప్రస్తుతం పాక్‌లో రాజకీయ అనిశ్చితి, భద్రతా సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో, ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో మిలటరీ ఆపరేషన్లు నడుస్తున్న క్రమంలో ఆసిమ్ మునీర్‌కు పదోన్నత కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశానికి సంబంధించిన వ్యవహారాల్లో ఆర్మీ ప్రభావం కొనసాగుతోందనడానికి ఉదాహరణగా కూడా దీనిని చెప్పవచ్చు.

**వాయుసేన చీఫ్ పదవీకాలం పొడిగింపు**

కాగా ఆసిమ్ మునీర్‌కు పదోన్నతితో పాటు ఎయిర్ చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధూ పదవీకాలాన్ని కూడా పొడిగిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆయన త్వరలో పదవీ విరమణ చేయాల్సి ఉండగా ప్రస్తుతం ఆయన తన పదవిలో కొనసాగుతారు.



# అన్ని దేశాలకూ వ్యాక్సిన్లు

- కరోనా తరహా విపత్తుల నివారణపై ఒప్పందం
- డబ్ల్యూహెచ్ఓ సమావేశంలో సభ్య దేశాల నిర్ణయం
- ఫార్మా ఉత్పత్తుల్లో 20 శాతం డబ్ల్యూహెచ్ఓకు..
- పేద దేశాలకు అందించేందుకు వీలుగా నిర్ణయం
- ఓటింగ్‌కు అమెరికా దూరం



జెనీవా: భవిష్యత్తులో కరోనా వంటి మహమ్మారులు విజృంభిస్తే ఎలా ఎదుర్కోవాలన్న దానిపై డబ్ల్యూహెచ్‌వో సభ్యదేశాలు చరిత్రాత్మక ఒప్పందానికి వచ్చాయి. మంగళవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉన్న డబ్ల్యూహెచ్ఓ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావే శంలో సభ్యదేశాల ప్రతినిధులు ఈ ఒప్పందంపై సంత కం చేశారు. కరోనా మహమ్మా రితో ప్రపంచమంతా అతలాకుతలమైన క్రమంలో..మరోసారి అలాంటి విపత్తు వస్తే ఎలా ఎదుర్కోవాలన్న దానిపై 2022లో డబ్ల్యూహెచ్ఓలో చర్చలు మొదలయ్యాయి. తాజాగా ఒప్పందం కుదిరింది. మొత్తం 135 సభ్యదేశాలకు గాను 124 దేశాలు అను కూలంగా ఓటేయగా.. అమె రికా, రష్యా, ఇజ్రాయెల్ సహా 11దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయాయి. "ప్రజారోగ్యానికి సంబం ధించి ఇది చరిత్రాత్మక ఒప్పందం. భవిష్యత్తులో ఏదైనా మహమ్మారి వస్తే.. అందరం కలసికట్టుగా పోరాడి, ప్రపంచాన్ని రక్షించుకుంటాం" అని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ పేర్కొన్నారు. అయితే డబ్ల్యూహెచ్‌వోకు అత్యధికంగా నిధులు ఇచ్చే అమెరికా దూరంగా ఉండటంతో.. ఈ ఒప్పందం ఏమేర సఫలీకృతం అవుతుందన్న సందేహాలున్నాయి.

**ఏమిటీ ఒప్పందం?**

భవిష్యత్తులో ఏదైనా మహమ్మారి వస్తే.. దానికి సంబంధించిన వ్యాక్సిన్లు, ఔషధాలు, చికిత్సలు వంటివి ఏ దేశం అభివృద్ధి చేసినా కూడా.. అన్నిదేశాలకు అందు బాటులోకి తేవాలి. సభ్య దేశాల్లోని ఫార్మా సంస్థలు ఉత్పత్తి చేసే వ్యాక్సిన్లు, ఔషధాలు, టెస్ట్ కిట్లలో 20 శాతం డబ్ల్యూహెచ్‌వోకు అందజేయాలి. వాటిని పేద దేశాలకు సరఫరా చేస్తారు. ఒప్పందంలోని నిబంధనల కు సభ్య దేశాలు స్వచ్ఛందంగా కట్టుబడి ఉండాలి.

# పాక్‌లో స్కూల్ బస్సుపై ఉగ్రదాడి

**నలుగురు పిల్లలు మృతి, 38 మందికి గాయాలు**



ఉగ్రవాదులు మరోసారి అమాయక ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో పాకిస్థాన్ బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఒక స్కూల్ బస్సును లక్ష్యంగా చేసుకుని బాంబు దాడ చేశారు. ఈ ఘటనలో నలుగురు పిల్లలు అక్కడికక్కడే మరణించగా మరో 38 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ పేలుడును అక్కడి హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు. మరోవైపు అధికారులు ఈ దాడి ఘట నపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనను హోంమంత్రి తీవ్రంగా ఖండించారు. సమాచారం ప్రకారం, స్కూల్ బస్సు పిల్లలను తీసుకెళ్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన వెంటనే సహాయ, రక్షణ చర్యలు ప్రారంభమయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పిల్లలను క్వెట్టా, కరాచీలోని పెద్ద ఆసుపత్రులకు తరలించారు. పాకిస్థాన్ హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితు ల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. దేశంలో భయాన్ని, అస్థిరతను వ్యాప్తి చేయడమే వారి దాడి ఉద్దేశమని, అయితే ప్రభుత్వం, భద్రతా దళాలు వీటిని విజయవంతం చేయనివ్వవని వెల్లడించారు.

చైతన్యరథం




# ఢిల్లీ ఇంటికి..
# ప్లే ఆఫ్స్‌కు ముంబై ఇండియన్స్!



POINTS TABLE

| POS | TEAM | P | W | L | NR | NRR | POINTS |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Q | 12 | 9 | 3 | 0 | 0.795 | 18 |
| 2 | Q | 12 | 8 | 3 | 1 | 0.482 | 17 |
| 3 | Q | 12 | 8 | 3 | 1 | 0.389 | 17 |
| 4 | Q | 13 | 8 | 5 | 0 | 1.292 | 16 |
| 5 | | 13 | 6 | 6 | 1 | -0.019 | 13 |
| 6 | | 13 | 5 | 6 | 2 | 0.193 | 12 |
| 7 | | 12 | 5 | 7 | 0 | -0.506 | 10 |
| 8 | | 12 | 4 | 7 | 1 | -1.005 | 9 |
| 9 | | 14 | 4 | 10 | 0 | -0.549 | 8 |
| 10 | | 13 | 3 | 10 | 0 | -1.030 | 6 |

ఐపీఎల్ 2025 సీజన్‌లో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ దుమ్మురేపింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 59 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా.. ఢిల్లీ క్యాపిటల్స్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. 59 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం ఢిల్లీ కొంపముంచింది. ఆఖరి మ్యాచ్‌లో గెలిచినా.. ముంబైని అధిగమించే పరిస్థితి ఢిల్లీకి లేదు. భారీ తేడాతో ఓడిపోవడంతో రన్‌రేట్ బాగా తగ్గింది. దాంతో ముంబై ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. నమన్ ధీర్(8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముఖేష్ కుమార్(2/48) రెండు వికెట్లు తీయగా.. దుష్మంత్ చమీరా, ముస్తాఫిజుర్ రెహ్మాన్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. చివరి 2 ఓవర్లలో ముంబై 48 పరుగులు చేయడం గమనార్హం. 19వ ఓవర్ వేసిన ముఖేష్ కుమార్ 27 పరుగులిచ్చి ఢిల్లీ క్యాపిటల్స్ కొంపముంచాడు.

అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 18.2 ఓవర్లలో 121 పరుగులకు కుప్పకూలింది. సమీర్ రిజ్వీ(35 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 39), విప్రజ్ నిగమ్(11 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) టాప్ స్కోరర్లుగా నిలిచారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో మిచెల్ సాంట్నర్(3/11), జస్‌ప్రీత్ బుమ్రా(3/12) మూడేసి వికెట్లతో ఢిల్లీ పతనాన్ని శాసించారు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, విల్ జాక్స్, కర్ణ్ శర్మ తలో వికెట్ తీసారు.

లక్ష్యచేధనలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు కేఎల్ రాహుల్(11), ఫాఫ్ డుప్లెసిస్(6) తీవ్రంగా నిరాశపరిచారు. అభిషేక్ పోరెల్(6) కూడా ఔటవ్వడంతో పవర్ ప్లేలోనే ఢిల్లీ 3 వికెట్లు కోల్పోయి 49 పరుగులు చేసింది. ఆ వెంటనే నిలకడగా ఆడిన విప్రజ్ నిగమ్‌ను మిచెల్ సాంట్నర్ రిటర్న్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ట్రిస్టన్ స్టబ్స్(2)ను బుమ్రా ఔట్ చేయడంతో ఢిల్లీ 65 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. నిలకడగా ఆడిన సమీర్ రిజ్వీని క్లీన్ బౌల్డ్ చేసిన మిచెల్ సాంట్నర్.. అషుతోష్ శర్మ(18)ను స్టంపౌట్ చేశాడు. దాంతో ఢిల్లీ ఓటమి ఖాయమైంది. మధవ్ తివారి, ముస్తాఫిజుర్ రెహ్మాన్‌లను బుమ్రా పెవిలియన్ చేర్చి ముంబై విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## 12 బంతుల్లో మ్యాచ్‌ను మలుపు తిప్పిన సూరీడు!

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్(43 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 73 నాటౌట్) దుమ్మురేపాడు. ప్లే ఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో సూరీడు మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ చేశాడు. యువ బ్యాటర్ నమన్ ధీర్‌తో కలిసి 12 బంతుల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్.. ఢిల్లీ బౌలర్ల ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. ముస్తాఫిజుర్ రెహ్మాన్ వేసిన మూడో ఓవర్‌లోనే రోహిత్ శర్మ(5) ఔటవ్వగా.. విల్ జాక్స్(21)ను ముఖేష్ కుమార్ పెవిలియన్ చేర్చాడు.

ర్యాన్ రికెల్టన్(25)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి 55 పరుగులు జోడించిన తిలక్ వర్మను ముఖేష్ కుమార్ పెవిలియన్ చేర్చాడు. హార్దిక్ పాండ్యా(3) కూడా తీవ్రంగా నిరాశపర్చడంతో ముంబై 123 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో నమన్ ధీర్‌తో సాయంతో సూర్యకుమార్ యాదవ్ 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 18 ఓవర్లు ముగిసే సమయానికి ముంబై ఇండియన్స్ 132 పరుగులే చేసింది.

దాంతో ముంబై 160 పరుగులు చేస్తుందా? అనిపించింది. కానీ ముఖేష్ కుమార్ వేసిన 19వ ఓవర్‌లో సూర్యకుమార్ యాదవ్ ఓ భారీ సిక్సర్ బాదగా.. నమన్ ధీర్ 4, 6, 6, 4 బాది 27 పరుగులు పిండుకున్నాడు. దుష్మంత్ చమీరా వేసిన ఆఖరి ఓవర్‌లో సూర్య రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లు బాది 21 పరుగులు పిండుకున్నాడు. 12 బంతుల్లో సూర్య, నమన్ ధీర్ 6,1,4,6,6,4,4,0,6,6,4,1 వరుసగా బౌండరీలు బాది 48 పరుగులు పిండుకున్నారు. దాంతో మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. 160 పరుగులు చేస్తుందా? అని అనుకున్న ముంబై ఇండియన్స్ 180 పరుగులు చేసింది.

# 36వేల కోట్ల మినిట్ వ్యూస్..
# ఛాంపియన్స్ ట్రోఫీ ఆల్‌టైమ్ రికార్డ్




2025 ఛాంపియన్స్ ట్రోఫీ రికార్డ్ సృష్టించింది. ఐసీసీ ఛాంపియన్స్? ట్రోఫీ చరిత్రలో అత్యధిక మంది వీక్షించిన టోర్న మెంట్‌గా ఈ ఎడిషన్ ఛాంపి యన్స్ ట్రోఫీ నిలిచింది. పాకిస్థాన్–దుబాయ్ వేదికగా తాజాగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ వరల్డ్‌వైడ్‌గా 368 బిలియన్ మినిట్ వ్యూస్ (36 వేల కోట్ల నిమిషాలు) సాధించినట్లు బుధవారం ఐసీసీ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. గత ఎడిషన్ (2017)తో పోలిస్తే వ్యూవర్‌షిప్ 19 శాతం పెరిగింది.

### ఫైనల్ మ్యాచ్ రికార్డ్

ఇదే టోర్నమెంట్‌లో భారత్– న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్ కూడా అరుదైన ఘనత సాధించింది. ఈ మ్యాచ్ గ్లోబల్‌వైడ్‌గా 65.3 బిలియన్ లైవ్ వ్యూస్ మినిట్స్ సాధించింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలో ఒక మ్యాచ్‌కు ఈ రేంజ్‌లో వ్యూస్ రావడం ఇదే తొలిసారి. ఈ క్రమంలోనే ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక మంది వీక్షించిన మ్యాచ్‌గా రికార్డ్ సృష్టించింది.

ఐసీసీ ఈవెంట్లలో అత్యధిక వ్యూస్ సాధించిన మూడో మ్యాచ్‌గా ఇది రికార్డ్ కొట్టింది. ఈ లిస్ట్‌లో 2023 వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్ (భారత్–న్యూజిలాండ్), ఫైనల్ (భారత్–ఆస్ట్రేలియా) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి

మరోవైపు, ఈ ఛాంపి యన్స్ ట్రోఫీలో సగటున ప్రతి ఓవర్ 308 మిలియన్ మినిట్ వ్యూస్ సాధించింది. ఈ క్రమంలో ఐసీసీ నిర్వహిస్తున్న ఈవెంట్‌లలో సింగిల్ ఓవర్‌కు అత్యధిక వ్యూస్ సాధించిన టోర్నీగా రికార్డ్ కొట్టింది

కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి– మార్చిలో ఈ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నీకి జియోస్టార్ అధికారిక బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరించింది. తెలుగు సహా పలు ప్రాంతీయ భాషల్లో భారత్ మొత్తం జియోస్టార్ కవరేజీ అందించింది. దీంతో పాటు 29 ఛానెల్స్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ లైవ్ స్ట్రీమింగ్ అయ్యింది. ఇక మార్చి 09న దుబాయ్ వేదికగా భారత్–న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన 4 వికెట్ల తేడాతో నెగ్గి, ఛాంపియన్స్‌గా అవతరించింది. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# నేనే ధోనీ అయితే ఇప్పటికే
# రిటైర్మెంట్ ప్రకటించేవాడిని: సంజయ్ బంగర్




తానే మహేంద్ర సింగ్ ధోనీ అయితే ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించేవాడినని టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ధోనీ 17 బంతుల్లో ఓ సిక్స్‌తో 16 పరుగులు చేశాడు. అతని స్లో బ్యాటింగ్ సీఎస్‌కే విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే ధోనీపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎల్ నుంచి ధోనీ తప్పుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

ధోనీ మాత్రం తన రిటైర్మెంట్‌పై ఎలాంటి నిర్ణయం వెల్లడించలేదు. గత ఐదేళ్లుగా అతని రిటైర్మెంట్‌పై ప్రచారం జరుగుతుంది. ధోనీ మాత్రం ప్రతీ సీజన్ ఆడుతూనే ఉన్నాడు. అయితే ఈ సీజన్‌లో అతను దారుణంగా విఫలమయ్యాడు. ఈ క్రమంలోనే సంజయ్ బంగర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తానే ధోనీ స్థానంలో ఉంటే ఇప్పటికే ఆట నుంచి తప్పుకునేవాడినని తెలిపాడు. ధోనీ ఉన్నా.. లేకున్నా చెన్నై ఫ్రాంచైజీ అభివృద్ధి చెందుతుందని తెలిపాడు. 'రిటైర్మెంట్ అనేది ధోనీ నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. నేనే ధోనీ అయితే మాత్రం క్రికెట్ ఆడింది ఇక చాలని భావిస్తా. ఫ్రాంచైజీ ప్రయోజనాలు కూడా నేరవేర్చాను కాబట్టి సంతోషంగా ఆటకు వీడ్కోలు పలికేవాడిని. జట్టులో మార్పు అనేది ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కాబట్టి రిటైర్మెంట్ తీసుకోవడానికి అనువైన సమయం అంటూ ఏదీ ఉండదు. తాను నిష్క్రమించినా అభివృద్ధి దానంతట అదే జరుగుతుందనేది ధోనీ గ్రహించాలి.'అని సంజయ్ బంగర్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ధోనీ 13 మ్యాచ్‌ల్లో 135.17 స్ట్రైక్‌రేట్‌తో కేవలం 196 పరుగులు మాత్రమే చేశాడు. లోయరార్డర్‌లో బరిలోకి దిగిన ధోనీ.. కొన్ని మ్యాచ్‌ల్లో పర్వాలేదనిపించినా.. మరికొన్ని మ్యాచ్‌ల్లో సరైన ఫినిషర్ పాత్ర పోషించలేదు. మే 25న గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ చివరి మ్యాచ్ ఆడనుంది.

చైతన్య రథం
సినిమా





# వీరమల్లు.. కథాసారమదే!

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రాబోతున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందిన చిత్రం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇందులోని 'అసుర హననం' పాటను ఐదు భాషల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దర్శక, నిర్మాతలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "పవన్ కల్యాణ్‌ను డైరెక్ట్ చేయడమే ఒక అవార్డు. ఈ ప్రాజెక్టుకు ప్రధాన కారణం క్రిష్. ఆయన టార్చ్‌వేసి నాకు ఇచ్చారు. నేను పూర్తి చేశాను. ఈ పాటకు 'అసుర హననం' అనే టైటిల్‌ను కీరవాణి సెలెక్ట్ చేశారు. ఈ పాటలోని ఫైట్స్ అన్నీ పవన్ కల్యాణ్ డిజైన్ చేసి కొరియోగ్రఫీ చేశారు. 60 రోజులు చిత్రీకరించాం. రెండు పార్టులుగా రానున్న చిత్రం తొలి భాగం 'హరిహర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'గా విడుదలవుతుంది. స్వార్డ్ అంటే ఖడ్గం. బాబీ దేవోల్ పాత్ర. స్పిరిట్ అంటే ధైర్యం. పవన్కల్యాణ్ పాత్ర. వీరిద్దరి మధ్య జరిగే యుద్ధమే సినిమా. అందుకే ఈ టైటిల్ పెట్టాం" అన్నారు దర్శకుడు జ్యోతికృష్ణ "హరిహర వీరమల్లు నాకు చాలా ప్రత్యేకం. ఐదేళ్ల క్రితం దీన్ని ప్రారంభించాం. మొదలు పెట్టినప్పటికీ ఇప్పటికీ నాలో ఎన్నో మార్పులొచ్చాయి. నేను పవన్‌కు వీరాభిమానిని. ఆయనతో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అన్నారు నిధి అగర్వాల్. "ఎంతో కష్టపడి చిత్రాన్ని రూపొందించాం. నేను ఇండస్ట్రీకి వచ్చి 54 ఏళ్లు అవుతోంది. అన్ని భాషల్లోనూ హిట్ చిత్రాలు నిర్మించాను. సందేశాత్మక చిత్రాలు తీయడం నాకు ఆసక్తి. నేను పవన్‌తో "సత్యాగ్రహి' సినిమా తీయాలని భావించా. కొన్ని కారణాల వల్ల అది పట్టాలెక్కలేదు. తర్వాత 'వేదాళం' సినిమా రీమేక్ అనుకున్నాం. అదీ ఆగిపోయింది. తర్వాత క్రిష్ హరిహర వీరమల్లు లైన్ చెప్పారు. దీన్ని పవన్‌కు వివరించా. వెంటనే ఓకే చేశారు. అనుకోని కారణాల వల్ల చిత్రం ఆలస్యమైంది. నా కుమారుడు జ్యోతికృష్ణ దర్శకత్వం వహించాడు. అన్ని భాషల్లోనూ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు ఏఎం రత్నం.

బ్లో అప్



వామికా గబ్బి



# కేన్స్ కార్పెట్‌పై జాన్వీ..

తారల సందడితో 78వ కేన్స్ చిత్రోత్సవాలు కోలాహలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈనెల 13న ప్రారంభమైన సినీ వేడుక 24 వరకు జరగనుంది. ఈ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇప్పటికే కొందరు నటీనటులు అరంగేట్రం చేసి ఆకట్టుకున్నారు. తాజాగా నటి జాన్వీకపూర్ తొలిసారి కేన్స్‌లో మెరిశారు. తన లుక్కుతో శ్రీదేవిని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆమె కేన్స్ లుక్కు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. పొడవాటి గౌనును ధరించిన జాన్వీ రాచరికం ఉట్టిపడేలా రెడ్ కార్పెట్పై హొయలొలి కించారు. ఆమెతోపాటు 'హొమ్ బౌండ్ చిత్రబృందం కూడా కేన్సుకు హాజరైంది. రెడ్ కార్పెట్‌పై జాన్వీకి ఇషాన్ ఖట్టర్ సాయం చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. జాన్వీ లుక్ చూసినవారంతా శ్రీదేవి గుర్తుకు వస్తున్నారంటూ కామెంట్స్ పెడుతు న్నారు. ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్ జంటగా నీరజ్ మైవాన్ తెరకెక్కించిన 'హొమ్ బౌండ్ సినిమాని ఆ వేడుక లో ప్రదర్శించనున్నారు. ఈ ఏడాది కేన్సుకు ఎంపికైన ఏకైక భారతీయ చిత్రం ఇదే కావడం విశేషం. ఇది టీముకు దక్కిన గౌరవం అని జాన్వీ అన్నారు. దీనికోసం చిత్రబృంద మంతా అక్కడికి చేరుకుంది.

## అందమైన సమాధానమే

# అందలమెక్కించింది!

మూడు దశాబ్దాల క్రితం.. 1994లో మనీలాలో జరిగిన మిస్ యూనివర్స్ పోటీల్లో భారత అమ్మాయి సుస్మితా సేన్ విజయం సాధించి చరిత్ర పుటల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఆ పోటీల్లో అందం, అభినయంతోపాటు ఆమె కనబరిచిన ప్రతిభ, ఆత్మవిశ్వాసమే 18 ఏళ్ల వయసులోనే విశ్వసుందరి కిరీటాన్ని కైవసం చేసుకునేలా చేశాయి. అయితే, కిరీటం సొంతం చేసుకోవడంలో కీలకమైన క్వశ్చన్ -ఆన్సర్ రౌండ్లో సుస్మితా చూపించిన ఆత్మవిశ్వాసమే ఆమెను ప్రపంచ వేదికపై నిలబెట్టింది. స్త్రీకి మీరిచ్చే నిర్వచనమేంటి? అనే ప్రశ్న సుస్మితకు ఎదురైంది. "మహిళగా జన్మించడం దేవుడిచ్చిన వరంగా భావిస్తా. దాన్ని మనందరం అభినందించాలి. ఓ చిన్నారికి ఆయువు పోసేది తల్లి. ప్రేమానురాగాలు పంచేది మహిళ. ప్రేమ, సంరక్షణ అంటే ఏంటో ఓ పురుషుడికి చూపించేది స్త్రీ. ఇదే మహిళకు నేనిచ్చే నిర్వచనం" అని సుస్మితా సేన్ ఇచ్చిన సమాధానానికి న్యాయనిర్ణేతలతో సహా ప్రేక్షకులందరూ ఫిదా అయ్యారు. దీంతో ప్రపంచ సుందరి కిరీటాన్ని ఆమె కైవసం చేసుకున్నారు.



చాలా ఏళ్ల తర్వాత.. 2022లో ఇదే ప్రశ్న ఆమె కుమార్తె నుంచి సుస్మితాకు ఎదురైంది. అప్పట్లో హిందీ మీడియం చదివిన తనకు న్యాయనిర్ణేతలు అడిగిన ప్రశ్న కొంచెం ఆందోళనకు గురి చేసిందన్నారు. మహిళకు ఉండాల్సిన లక్షణాలు అని కాకుండా ఎసెన్స్ అనే ఇంగ్లిష్ పదాన్ని వాడారని, దాన్ని ఎలా అర్థం చేసుకున్నానో తనకే తెలియదన్నారు. అయినప్పటికీ చాలా స్పష్టంగా, ధీమాగా సమాధానమిచ్చానని.. భగవంతుడే ఆ మాటలు పలికించినట్టు భావిస్తానని సుస్మితా వివరించారు.

## స్పెషల్ సెట్స్‌లో

# యాక్షన్ సీక్వెన్స్

అక్కినేని యంగ్ హీరో అఖిల్ ప్రస్తుతం లెనిన్ చిత్రాన్ని దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) డైరెక్షన్‌లో చేస్తున్నాడు. కాగా ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన లేటెస్ట్ అప్ డేట్ ఏమిటంటే.. జూన్ మొదటివారంలో ఓ ప్రత్యేక సెట్‌లో సినిమా క్లైమాక్స్‌ను షూట్ చేస్తారట. ఈ క్లైమాక్స్ కోసం కొన్ని స్పెషల్ స్టంట్స్ ప్లాన్ చేసారు. అఖిల్‌పై ఈ స్టంట్స్‌ను షూట్ చేస్తారట. ఈ సీక్వెన్స్ షూట్ అనంతరం అఖిల్‌పై ఓ సాంగ్‌ను కూడా షూట్ చేస్తారట. ఈ సాంగ్ కోసం కూడా ప్రత్యేకంగా సెట్స్ వేస్తున్నారట. మొత్తానికి లెనిన్ కోసం అఖిల్ బాగా కష్టపడుతున్నాడు. మరి ఈ సినిమా ఏ రేంజ్‌లో హిట్ అవు తుందో చూడాలి. కాగా ఈ సినిమా.. రాయలసీమ బ్యాక్ డ్రాప్‌తో చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతుంది.



అఖిల్ మాడ్యులేషన్ కూడా పూర్తిగా చిత్తూరు యాసలోనే ఉండబోతుంది. ఇక ఈ సినిమాలో అందాల భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్ర యూనిట్ అనుకుంటున్న ప్లాన్ ప్రకారం ఈ చిత్రాన్ని దసరా బరిలో రిలీజ్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని పలువురు కామెంట్ చేస్తున్నారు. ఇక సినిమాపై భారీ అంచనాలున్నాయి.

# ..తాండవం ప్రాజెక్టులోకి విజయశాంతి?



నందమూరి బాలయ్య -బోయపాటి శ్రీను కాంబినేషన్లో వచ్చిన 'అఖండ' చిత్రం అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో 'అఖండ 2 -తాండవం'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సినిమా గురించి వినిపిస్తున్న అప్‌డేట్ ప్రకారం ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ రోల్ కోసం సీనియర్ హీరోయిన్‌ను ఎంపిక చేయాలని బోయపాటి ప్లాన్ చేస్తున్నాడట. బోయపాటిచూపు విజయశాంతి వైపు ఉందని.. బాలయ్య -విజయశాంతి కలయిక మళ్లీ కుదిరితే అదిరిపోతోందని బోయపాటి ఫీల్ అవుతు న్నారట.మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో చూడాలి. కాగా ఈ సినిమా మొత్తంలోనే ఈ రోల్ హైలైట్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం బాలయ్య అఘోర పాత్రపై కీలక సన్నివేశాలను షూట్ చేస్తున్నారు. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. బోయపాటి శ్రీను -బాలయ్య కాంబినేషన్‌లో హ్యాట్రిక్ విజయాలు నమోదయ్యాయి. దీంతో 'అఖండ 2 -తాండవం'పై రెట్టింపు అంచనాలున్నాయి.

# పాజిటివ్ బజ్‌తో భైరవం

టాలీవుడ్‌లో తెరకెక్కిన లేటెస్ట్ మల్టీస్టారర్ చిత్రం 'భైరవం' ప్రేక్ష కుల్లో మంచి బజ్ క్రియేట్ చేసిం ది.దర్శకుడు విజయ్ కనకమేడల తెరకెక్కించిన సినిమాలో బెల్లం కొండ శ్రీనివాస్,మంచు మనోజ్, నారా రోహిత్ కలిసి నటిస్తుండ టంతో సినిమా ఎలా ఉండ బోతుందా? అని అందరూ ఆసక్తి గా ఎదురు చూస్తున్నారు.సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన ప్రమోష నల్ కంటెంట్ ఈమూవీపై పాజి టివ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా సినిమా నుంచి మంచు మనోజ్ చేస్తున్న గజపతి పాత్రకు



సంబంధించిన 'థీమ్ ఆఫ్ గజ పతి'ని మేకర్స్ రిలీజ్ చేశారు. గజపతి పాత్ర ను ఎలివేట్ చేస్తూ సాగే ఈథీమ్‌సాంగ్ ఆసక్తికరంగా ఉంది. ఇక ఈ పాట ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో సినిమాలో మనోజ్ పాత్ర ఎలాఉండ బోతుం దా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిం చగా కెకె రాధామోహన్ ప్రొడ్యూస్ చేశారు.